కర్నూలు । నంద్యాల
వార్త
27 జూన్ 2025 శుక్రవారం పేజీలు 4

## శ్రీశైలం జలాశయంకు చేరుకుంటున్న.. వరద నీరు



శ్రీశైలంప్రాజెక్టు, జూన్26, ప్రబాతవార్త

శ్రీశైలం జలాశయంకు ఎగువన ఉన్నా జలాశయాల నుండి వరద నీరు వచ్చిచేరుతుండడంతో జలశయ నీటిమట్టం క్రమేనా పెరుగుతుంది. ఈక్రమంలోనే ఎగువన ఉన్నా జూరాల ప్రాజెక్టు క్రస్ట్‌గేట్ల గుండా 73998 క్యూసెక్కుల నీరు, విద్యుత్ ఉత్పత్తి అనంతరం 27,461 క్యూసెక్కుల నీరు మొత్తం 1,01,459 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చిచేరుతుంది. ఈ క్రమంలోనే గురువారంనాటికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం సాయంత్రం 6గంటల సమయానికి 863.10 అడుగులుగా ఉండగా నీటి నిల్వ సామర్థ్యం 115.7856 టియంసిలుగా నమొదు అయింది. రిజర్వయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 885.00 అడుగులు, నీటినిల్వ సామర్థ్యం 215.8070 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో ప్రస్తుతం ఉత్పత్తి నిలిచిపోయింది.

# శ్రీశైలం ఆలయ ప్రవేశంలో.. తనిఖీలు ఎక్కడ..!?

### సెల్ఫోన్లతో జోరుగా సెల్ఫీలు.. ఆలయ భద్రత గాలికి వదిలేసినట్లేనా..

**శివ.. శివా శ్రీశైల మల్లయ్య నీ ఆలయ ప్రవేశంలో భక్తులకు తనిఖీలేక్కడ స్వామి..? ఆలయంకు భద్రత ఉన్నట్టా..? లేనట్లా..? ఉంటే ఆలయంలోపల భక్తులు చరవాణీలతో జోరుగా సెల్ఫిఫోటోలు దిగడం ఏమిటి స్వామి..? మరి భద్రత మాటేంటి స్వామి..? ఆలయ భద్రత గాలికి వదిలేసినట్లేనా స్వామి..? ఈ ప్రశ్నలన్నింటికి సమాదానం ఇచ్చేవారేవరు స్వామి...?పేరుకేనా స్వామి దేవస్థానం సేక్యూర్యుటి..? వారు విధులను సక్రమంగా నిర్వర్తిస్తే ఆలయంలోపలికి సెల్‌ఫోన్‌లు ఏరకంగా తీసుకుపోతున్నారు స్వామి..? ఈ చిత్రాలను చూస్తే దేవస్థానం సేక్యుర్యూటి విధులు ఎంత మాత్రం నిర్వర్తింస్తుందో ఇట్టే ఆర్ధం అవుతుంది.**



శ్రీశైలం ప్రాజెక్టు, జూన్ 26
ప్రభాతవార్త :
ఆలయ ప్రవేశం, దర్శనార్ధం లోపలికి ప్రవేశించే వారి వద్ద ఎటువంటి సేల్‌ఫోన్‌లు అనుమతించరాదని గత ఏడాది అప్పటి క్షేత్రపాలన అధికారి సెప్టెంబర్ మాసంలో లేఖ పూర్వకంగా తెలియపరుస్తూ శ్రీశైలదేవస్థానం నందు విధులు నిర్వర్తిసు న్న విభాగా దిపతులు, శాఖధిపతులు మరియు సిబ్బంది ఎవ్వరూ కూడా చరవాణీ తీసుకొని ఆలయ ప్రవేశం చేయరాదని అందుకు విరుద్ధంగా చేయరాదని అందుకు విరుద్దంగా ఆలయ ప్రవేశం చేసిన యెడల నిభందనలను అనుసరించి సంబందితులపై చర్యలు గైకోనబడునని లేఖలో వివరించారు. ఎద్దైన



సంఘటన జరిగిన పుడే అంతా హడావిడి, తరువాత యధా రాజా తధా ప్రజా అన్న సామేతాల ఉంది సేక్యూర్యుటి తీరు. ఆలయ భద్రత కొరకు నియమించుకున్న సేక్యూర్యుటి తాము చేయాలి న విధులు నిర్వరి ంచకుండా భక్తులు క్యూలైన్ల వద్ద ఆలయ ప్రవేశం వద్ద టికేట్లు తనిఖీ చేయడం ఏమిటి..? ఈ విధులు దేవస్థానం సిబ్బంది చూడరా..? సేక్యూర్యుటి యూనిఫాంలో ఉంటూ వారికి కేటాయించిన వద్ద విధులు కొందరు నిర్వర్తించకుండా ఆలయంలోపల ప్రత్యక్షం అవ్వడం, కొందరు భక్తులను తొడుకోని వచ్చి తమ స్వలాభం కొసం దర్శనాల కొరకు పాకులాడడం, మరి కొందరు హజారు పలకడం పిచ్చాపాటిగా కలియ తిరగడం, మమ్మల్ని అడిగేవారు ఎవరు అన్నట్లు గా వ్యవహరించడం ఇలా రకరకాలుగా పబ్బం గడుపుకోవడం పరిపాటిగా మారింది. సేక్యూర్యుటి గార్డులకు

• వివరాలు 2లో

## భక్తుల సౌకర్యాల కల్పనపై ఏర్పాట్లు పరిశీలన..

శ్రీశైలంప్రాజెక్టు, జూన్26, ప్రబాతవార్త

అష్టధశ శక్తిపీఠం, ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సందర్శించే భక్తుల సౌకర ్యల కల్పనపై గురువారంనాడు ప్రాంతీయ సంయుక్త కమీషనర్, మల్టీజోన్-2 తిరుపతి వారైన చంద్రశేఖర అజాద్ ఆయా విస్తృత ఏర్పాట్లపై క్షేత్రంలో ఈఓ ఎం. శ్రీనివాసరావుతో, సిబ్బందితో కలసి కలియతిరిగారు. రాష్ట్రప్రభుత్వం భక్తుల సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేయాలని నిర ్ణయించడంతో క్యూలైన్ల నిర్వహణ, ప్రసాదాల తయారి, అన్నప్రసాదవితరణ, పారిశుధ్యం, నిర్వహణ మొదలైన ఏర్పాట్లును రూపోందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాంతీయ సంయుక్త కమీషనర్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయం మొదలైన చోట్ల అవకాశం మేరకు క్యూలైన్లు వెడల్పులను పెంచే అంశాన్ని పరిశీలించాలని ఇంజనీరింగు అదికారులకు సూచించారు. అదే విధంగా పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ద కనబరచాలన్నారు. అన్నప్రసాద వితరణలో కూడా శుచీశుభ్రతకు పెద్దపీఠ వేయలనా న్నరు. అనంతరం ఈఓ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని విబాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది కూడా పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని కొరారు. సిబ్బంది అందరూ కూడా భక్తులతో మర్యాదగా మెలగాలని తెలిపారు. దేవదాయశాఖ వారు రూపోందించిన ఎస్.ఓ.పి అనుసరించి ఆయా ఏర్పాట్లన్నీ పకడ్బందిగా ఉండాలన్నారు. తరువాత ఇరువురు అధికారులు భక్తులతో నేరుగా సంభాషన చేయడం జరిగింది. ఈ విషయంపై భక్తులు పూర్తి సంతృప్తిని వ్యక ్తం చేసారు. ఈ కార్యక్రమంలో ఈఈ మురళీబాలకృష్ణ, ఏఈఓ మల్లికార్జునరెడ్డి, పర్యవేక్షకులు యం. శ్రీనివాసరావు, శివప్రసాద్, ప్రజాసంబందాల అధికారి టి. శ్రీనివాసరావు, శ్రీశైలప్రభ సంపాదకులు డాక్టర్ అనిల్‌కుమార్ తదితరలు పాల్గోన్నారు.



## ఆలూరు పరిస్థితులపై జగన్‌తో చర్చించిన.. ఎంఎల్ఏ విరుపాక్షి

- నియోజవకర్గ సమస్యలను జగన్‌కు విన్నవించిన ఎంఎల్ఏ

ఆలూరు రూరల్, జూన్ 26, ప్రభాతవార్త :
ఆలూరు నియోజకవర్గ సమస్యలను మాజీ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి వివరించినట్లు ఆలూరు ఎంఎల్ఏ విరుపాక్షి తెలిపారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నివాసంలో విరుపాక్షి ఆయనను కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలతో పాటు తాగు, సాగునీరు రైతులకు సబ్సిడీ విత్తనాలు, తదితర అంశాలపై చర్చించారు. వ్యవసాయసీజన్ ప్రారంభమైనందున సకాలంలో సబ్సిడీ విత్తనాలు అందితే ప్రయోజనకరంగా ఉంటుందని తెలియజేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన జగన్ భవిష్యత్తులో తాగు, సాగునీటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలియజేశారని విరుపాక్షి తెలిపారు.



# . తుంగభద్ర జలాశయంలో 80 టీఎంసీల నీటి నిల్వ చేయాలని నిర్ణయం

కర్నూలు ప్రభాత వార్త ప్రతినిది

జూన్ 27న జరిగే ఐసిసి సమావేశం పట్ల రైతుల మక్కువ, రికార్డు స్థాయిలో 46.290 టిఎంసి నీటి ని త్వుంగభద్ర జలాశయం క్రస్ట్ గేట్లు విరిగిపోయాయని, నిపుణుడు కన్హయ్య నాయుడు సలహా మేరకు తుంగభద్ర బోర్డు ఈసారి జలాశయంలో 80 టీఎంసీల నీటిని మాత్రమే నిల్వ చేయాలని నిర్ణయించింది. జూన్ 3న జరిగిన తుంగభద్ర బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాలు ప్రభాతవార్త కు తెలిపాయి. ఇంతలో, రిజర్వాయర్ కాలువలలో కూడా బోర్డు పనులు చేపట్టింది. ఇప్పుడు ఐసిసి సమావేశం షెడ్యూల్ చేయబడినందున, రైతులకు నీటిని పంపిణీ చేస్తే ఈ పనులు కూడా నిలిపివేయాల్సి ఉంటుంది. అయితే, రైతులకు నీటి పంపిణీ అత్యంత ముఖ్యమైన విషయం, మరియు ఈ పనులను మళ్ళీ చేపట్టవచ్చని నీటిపారుదల శాఖ అధికారులు తెలిపారు. 124వ నీటిపారుదల సలహా కమిటీ సమావేశం జూన్ 27న బెంగళూరులో జరగనుంది మరియు రైతులు ఈ సమావేశం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తుంగభద్ర



జలాశయం ద్వారా రాష్ట్రంలోని విజయనగరం, బళ్లారి, కొప్పల్, రాయచూరు జిల్లాల్లోని 10 లక్షల ఎకరాలకు నీరు అందుతోంది. దీని ద్వారా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన 3 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. వర్షాకాలంలో రిజర్వాయర్‌లో లభ్యమయ్యే నీటి కేటాయింపులపై చర్చించేందుకు కన్నడ, సాంస్కృతిక శాఖ మంత్రి శివరాజ్ తంగడ్గి అధ్యక్షతన జూన్ 27న మధ్యాహ్నం 3 గంటలకు విధానసౌధలోని రూమ్ నంబర్ 334లోని సమావేశ మందిరంలో 124వ నీటిపారుదల సలహా కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో రాయచూరు, బళ్లారి, విజయనగరం, కొప్పల్ జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. ఈ సంవత్సరం వర్షాకాలం ముందుగానేఈ వేగం పెరగడం వల్ల జలాశయంలో ఇప్పటికే 46.290 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయం ఇన్ ఫ్లో కూడా బాగుంది. జలాశయం నిల్వ సామర్థం 105.788 టీఎంసీలు అయినప్పటికీ, ఈ సంవత్సరం కేవలం 80 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ చేయబడుతోంది. వర్షం కురిసినప్పటికీ నిల్వ సామర్థం తగ్గడం జలాశయ చరిత్రలో ఇదే మొదటిసారి. కాబట్టి, రైతులు 25 టిఎంసిల నీటి కొరతను ఎదుర్కొంటారు. ఇప్పుడు, వర్షాకాలంలో ఇన్‌ఫ్లో మరియు ఇప్పుడు నిల్వ చేయబడిన నీటి లభ్యత ఆధారంగా, ఎడమ గట్టు, కుడి గట్టు మరియు విజయనగర కాలం నాటి కాలువలు, తాగునీరు మరియు పరిశ్రమలకు నీటిని పంపిణీ చేస్తారు. క్రస్ట్‌గేట్లు మారుతాయి: రిజర్వాయర్ యొక్క 33 క్రస్ట్ గేట్లు విరిగిపోయాయని నిపుణులు నివేదిస్తున్నారుతుంగభద్ర జలాశయం గేట్లు తెరిచి ఉన్నాయని, నిపుణుల సలహా మేరకు ఈసారి జలాశయంలో 80 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంటుందని నివేదికలు వెలువడ్డాయి. జూన్ 3న జరిగిన బోర్డు సమావేశంలో...

• వివరాలు 2లో

# ఆషాడం.. అధిక ప్రయాసం..!

: శూన్య మాసంగా గుర్తింపు...
: కొత్త దంపతులకు ఎడబాటు..
: నవవదువు పుట్టింటికి వెళ్లే మాసం..
: ప్రారంభమైన ఆషాఢమాసం..



కోసిగి, జూన్ 26, ప్రభాతవార్త :
"పూర్వాషాడ నక్షత్రంలో కూడిన పౌర్ణమి ఉన్న నెలనే ఆషాడ మాసం అంటారని పండితులు తెలుపు తున్నారు.. ఇది తెలుగు నెలల్లో 4వ మాసంగా లెక్కిస్తారు.. దీనినే శూన్య మాసమని కూడా అంటారు.. వర్షాకాలం కూడా ఈ నెలలోనే ప్రారంభమవుతుంది.. పౌర్ణమినాడు చంద్రుడు ఉత్తరాషాడ లేక పూర్వాషాడ నక్షత్రాల సమీపంలోనికి వచ్చే నెల ఇది.. ఉత్తరాయణ పుణ్యకాలం పూర్తయి సూర్యుడు మిథునరాశి నుంచి కర్కాటక రాశి లోనికి ప్రవేశిస్తాడు. దీంతో దక్షిణాయనం మొదలవుతుంది.. ఆషాడ శుద్ధ ఏకాదశి నాడు విష్ణువు పాల కడలిపై యోగనిద్రలోకి వెళ్లే సందర్భాన్ని తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజును గురు పౌర్ణమిగా కూడా వ్యవహరిస్తారు".. ఈ మాసంలో చేసే స్నానం, దానం, జపం, పారాయణం, విశేష ఫలితాన్నిస్తాయని చెప్పబడింది.. ఆషాఢంలో చేసే సముద్ర, నదీ స్నానాలు ఎంతో ముక్తిదాయకాలు.. అలాగే ఈ కాలంలో పాదరక్షలు,, గొడుగు, ఉప్పు దానం చేయడం శుభకరం.. ఆషాఢ మాసంలోనే దక్షిణాయనం ప్రారంభమ వుతుంది.. అంటే సూర్యుడు కర్కాటక రాశిలో ప్రవేశించినప్పటి నుంచి తిరిగి మకర రాశిలో ప్రవేశించే వరకు దక్షిణాయనం అంటారు.. ఈ ఆయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణంగా సంచరిస్తాడని పురోహితులు సెలవిస్తున్నారు.. దక్షిణాయనం పితృదేవతలకు ప్రీతికరమని కూడా చెప్పబడింది..వేదం ప్రకారం చూసినా అన్నం బహుకుర్వీత అంటోంది.. వ్యవసాయదారుని కృషికి అండగా భగవంతుని అనుగ్రహం తోడై వర్షరూపంగా ఎక్కువ పరిమాణంలో ధాన్యం పండి, ఎవరికి ఆకలి బాధ లేకుండా ఉండాలని పరమార్థం.. ఆషాఢ మాసం ప్రాముఖ్యత:- ఈ శూన్య మాసంలో ఆషాఢ శుద్ధ విదియ నాడు పూరి జగన్నాధ రథయాత్ర జరుగుతుంది.. ఆషాఢ శుద్ధ పంచమి స్కంధ పంచమిగా చెప్పబడింది.. షష్టి రోజున కుమార స్వామిని దర్శించాలి.. ఆషాఢ శుద్ధ సప్తమి మిత్రాఖ్య భాస్కర పూజ అని నీలమత పూరాణం, ద్వాదశ సప్తమీ వ్రతం, చతుర్వర్గ చింతామణి.. ఇక ఆషాఢ శుద్ధ అష్టమి మిహషమ్ని పూజ, స్తుతి కౌస్తుభంగా పరిగణిస్తారు.. అలాగే ఆషాఢ శుద్ధ నవమి ఐంద్రదేవిపూజ. ఆషాఢ శుద్ధ దశమి శాక వ్రత మహాలక్ష్మి వ్రతారంభం.. ఈ రోజున మహాలక్ష్మి పూజ చేసి ఒక నెల రోజుల పాటు ఆకుకూరలు తినటం మానేసి వాటిని దానం చేయాలి.. ఈ రోజును చాక్షుషమన్వాం తరాది దినం అంటారు.. ఈ మాసంలో జగన్నాథుని రథయాత్ర స్కంధ పంచమి, తొలి ఏకాదశి, గురు పౌర్ణమి లాంటి ప్రత్యేకమైన విశిష్ట పండుగలు ముఖ్యమైనవి.. శూన్య మాసం అంటే:- జ్యోతిష్య శాస్త్రం ప్రకారం సూర్యుడు నవగ్రహాలకు రాజు.. అసలు జ్యోతిష్యంలో ఒక్క గ్రహం రాశి మారటానికి ఒక్కో కాల వ్యవధి ఉంటుంది.. అంటే చంద్రుడు మేష రాశి నుంచి వృషభరాశికి మారటానికి రెండున్నర రోజులు పడుతుంది.. శని గ్రహం అయితే రెండున్నర సంవత్సరాలు పడుతుంది..

• వివరాలు 2లో

# రిటైర్డు ఉద్యోగుల హక్కుల హరణం.. శేషజీవితం ఎలా..!?

- ఆందోళనలో వేతన జీవులు
- కుటుంబ భద్రతపై దిగులు
- ఉద్యోగుల సంక్షేమానికి తిలోధకాలిస్తున్న ప్రభుత్వాలు ..



**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, కార్మిక సంక్షేమ కార్యక్రమాలకు తిలోధకాలిస్తున్నాయి. ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయి. హక్కులను కాలరాస్తున్నారు. కత్తిరింపులతో ఒక్కొక్క హక్కును తుంగలొ తొక్కుతున్నాయి. ఉద్యోగుల పదవీ విరమణ తర్వాత లభించే రాయితీలకు ప్రభుత్వాలు మంగళం పాడుతున్నాయి. దీంతో రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. శేష జీవితానికి భద్రత ఏంటనే కలతకు గురవుతున్నారు. పదవీ విరమణ తదనంతరం వచ్చే పెన్షన్ డబ్బులతో భరోసా ఉండేది. వచ్చే పెన్షన్ డబ్బుల కోసమైనా భార్య పిల్లలు బాగా చూసుకుంటారనే గ్యారెంటీ ఉండేది, అ భరోసా కాస్త పోయింది.. తదనంతరం భార్య జీవితానికి బరోసాతోపాటు ఆమె మృతి వరకు డిపెండెంట్ పెన్షన్ వచ్చేది. ఇలాంటి భద్రతకు, ఆశలకు ప్రభుత్వాలు పాతర వేస్తున్నాయి.**

కర్నూలు జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి :
పార్లమెంటులో 2025 ఆర్థిక చట్టం ఆమోదం2025 ఆర్థిక చట్టం (11:16 ఐఎస్ టి) ను మోడీ నాయకత్వంలోని ఎన్.డి.ఏ ప్రభుత్వం పార్లమెంటలో ఆమోదం తెలిపింది. గత నెల మే 30న ఈ చట్టాన్ని తీసుకు వచ్చింది. దీంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ చేశాక కరువు భత్యం (డి.ఏ), వేతన కమిషన్ ప్రయోజనాలకు అనర్హులయ్యారు. అంతేకాదు రాబోయో 8వ వేతన కమిషన్ ప్రయోజనాలు సైతం వీరికి వర్తించవు. ఈ చట్టం ద్వార అనేక మార్పులు చేసింది. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ నిర్మాణములో పెద్ద మార్పులు తేవటంతో రిటైర్ అయిన్ వారు తీవ్ర ఆంథోళన చెందుతున్నారు. భవిష్యత్తు సవరణలు అన్ని ప్రభుత్వ ఇష్టం ప్రకారమే ఉంటుంది. ఉద్యోగులు, సంఘాల ప్రమేయన్ని నిరోధించటం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వ సర్వీసు నుండి విరమణ చేసిన వారికి ఈ చట్టం వరిస్తుంది. ఎటువంటి బకాయిలు చెల్లించరు. ఈ చట్టంలో మరో విషయం ఏమిటంటే చట్ట బద్దంగా న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశం లేకుండా చేశారు. సెప్టెంబరు 17 పెన్షనర్ల దినోత్సవంకేంద్ర ప్రభుత్వం 1972 పెన్షన్ చట్టం తీసుక వచ్చింది. ఇప్పటి వరకు ఇది అమలులో ఉండింది. 1972 చట్టం అందరికీ వర్తింప చేయక పోవ టంతో ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు సుప్రీం కోర్టులో సవాల్ చేశాయి. అప్పట్లో ప్రస్తుత రిటైర్డ్ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి వై. వి. చంద్రచూద్ నేతృత్వంలో ఐదుగురు సభ్యులుగల ధర్మాసనం విచారించింది చివరికి 1982 సెప్టెంబరు 17న పెన్షన్ పథకాన్ని పదవీ విరమణతో అందరినీ సమానంగా చూడాలని, వర్తింప చేయాలని తీర్పు వెలువరించింది. చివరగా పొందిన జీతంలో 50 శాతం పెన్షన్, ఇతీర సంబందిత ప్రయోజనాలు సమానంగా ఇవ్వాలని తీర్పులో పేర్కొంది. అప్పటి నుండి సెప్టెంబర్ 17న పెన్షనర్ల దినోత్సవంఖి ను రిటైర్డ్ ఉద్యోగులు జరుపు కుంటున్నారు. 2025 ఆర్థిక చట్టంతో పెన్షనర్ల పాలిట శరఘాతమైందనే చెప్పాలి. 1972 పెన్షన్ ఇక వర్తించదు. చట్ట బద్ధమైన హక్కులను కాలరాస్తుందని ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు విమర్శిస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగ, కార్మిక ప్రయోజనాలను తీసి వేయటం అన్యాయమని ఆరోపిస్తున్నాయి. కార్పొ రేట్ పెట్టుబడి దారుల అనుకూల విధానాలు అమలు చేస్తున్నాయంటున్నారు. పదవీ విరమణ ఉద్యోగుల హక్కుల పరిరక్షణకు ఉద్యమాలకు సమాయత్తం కావాలని ఉద్యోగ , కార్మిక ఐక్య కార్యాచరణ సమతి పిలుపు నిస్తుంది. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగ ఉద్యోగులు, రిటైర్డు ఉద్యోగులు, కార్మిక ఐక్య పోరాటాలకు సన్నద్ధం అవుతున్నారు. ప్రజాప్రతినిధులకు జీతాలు, పెన్షన్ ఎందుకు? కేంద్ర రాష్ట్ర...

• వివరాలు 2లో

## ముందస్తు వర్షాల ప్రచారం.. రైతులను ముంచేసింది

- వర్షం లేక మొక్కజొన్న పంటను దున్నేసిన రైతులు
- ఖరీఫ్ మొదట్లోనే రైతన్నకు కంటతడి

పాములపాడు రూరల్, జూన్ 26, ప్రభాతవార్త:
ఈసంవత ్సరం ముందస్తు వర్షాలు వస్తాయని వాతావరణశాఖ చెప్పడం అలాగే రుతుపవనాలు జూన్ మొదటి వారంలోనే ఆంధ్రప్రదేశ్‌కు వస్తాయని చెప్పడంతో అంతేకాక మే నెల చివరి వారంలో అరకొర వర్షాలు కురియడంతో రైతన్నలు ఎంతో ఆశతో ఈసంవత ్సరం వర్షాలు బాగుంటాయని జూన్ మొదటి నుండి విత్తనాలు వేశారు...కానీ తీవ్రంగా నష్టపోయాయి...పాములపాడు మండలంలో దాదాపుగా 8 వేల హెక్టార్‌లలో మొక్కజొన్న పంట సాగుచేస్తారు. ఈపంట మడలంలో ప్రధాన పంటగా ఉంది. అందులో దాదాపుగా 40 నుండి 50 శాతం రైతులు జూన్ మొదటివారంలోనే మొక్కజొన్నపంట విత్తనాలు వేశారు. జూన్ మొదటివారం 8 మృగశిరకార్తీ రాకముందే విత్తనాలు వేశారు. మొదటివారంలో విత్తవేసేందుకు అరకొర పదును వర్షం కురిసినప్పటికి ఆ తరువాత వర్షాలు లేకపోవడంతో మండలంలో వర్షాధారంపై అధారపడిన రైతులు పంట ఎండిపోవడంతో దున్నేశారు, బోర్లు, బావుల కింద రైతులు వారం రోజులు స్పింకర్ల ద్వారా నీరు పెట్టినప్పటికి బావులకు నీరు వచ్చేంత వర్షాలు లేకపోవడంతో రైతులు పంటను దున్నేశారు. ఎండలు తీవ్రంగా ఉండడం, భూమిలో పదును లేకపోవడం పంటలను దున్నేసిన పరిస్థితి ఉంది. రైతులు ఎంతో ఆశతో ఖరీఫ్ పంట సాగుచేసేందుకు ముందుకుసాగారు కానీ వర్షాలు లేకపోవడంతో ఎకరాకు రూ.10 వేల నుండి రూ.15 వేల వరకు నష్టపోయారు. మళ్లి రైతన్న ఎంతో ధైర్యంతో వర్షాలు పడితే సాగుకు ముందుకు రావాల్సిన పరిస్థితి ఉంది. రైతులకు వరుసగా నష్టాలు ఎదురవడం, పంటలకు గిట్టుబాటు ధర కల్పించకపోవడం, వ్యవసాయానికి భరోసా కల్పించకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతన్న పరిస్థితి ఉంది. ఇప్పటికైనా రైతులకు ప్రభుత్వం అండగా నిలిచి విత్తనాలను ఉచితంగా పంపిణి చేసి ఎరువులను రాయితీకి ఇవ్వాలని పలువురు రైతులు కోరుతున్నారు.



# ఆషాడం.. అధిక ప్రయాసం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** రాహు, కేతువులకు ఒకటిన్నర సంవత్సరం, రవికి నెల రోజులు, ఇలా ప్రతి గ్రహానికి కొంత కాల పరిమితి ఉంటుంది.. అయితే ముఖ్యంగా సూర్యుడు నెలకు ఒక్కో రాశి చొప్పున(మేషాది మీనరాశులు) 12 రాశులలోనూ 12 నెలలు సంచరిస్తే సంవత్సర కాలం పూర్తవుతుంది.. సూర్యుడు మేషరాశి ప్రవేశాన్ని జ్యోతిష్య పరిభాషలో మేష సంక్రమణం అని, సూర్యుడు వృషభరాశి ప్రవేశాన్ని జ్యోతిష్య పరిభాషలో వృషభ సంక్రమణం అని, సూర్యుడు మిథున రాశి ప్రవేశాన్ని మిథున సంక్రమణం అని, కర్కాటక రాశి ప్రవేశాన్ని కర్కాటక సంక్రమణం అని ఇలా ఏయే రాశుల్లో ప్రవేశిస్తే ఆయా సంక్రమణ కాలంగా చెబుతారు..ఈ మాసంలోనే త్రిమూర్తి స్వరూపుడైన గురువుని ఆరాధించే పర్వదినం గురు పూర్ణిమ కూడా.. దీనినే వ్యాస పూర్ణిమ అని కూడా అంటారు..ఇక ఆషాఢ శుద్ధ విదియ నాడు పూరీ జగన్నాథ, బలభద్ర, సుభద్ర రథయాత్రలు కన్నుల పండుగగా జరుపుతారు.. స్కంధ పంచమినాడు సుబ్రమణ్యస్వామిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు.. ఆషాఢ షష్టమిని కుమార షష్టమిగా జరుపుకొంటారు.. ఆషాఢ సప్తమిని భాను సప్తమిగా చెప్పబడింది.. ఉత్తరం నుంచి దక్షిణ దిశకు పయనిస్తున్న సూర్యుడు మూడు నెలల తరువాత మధ్యకు చేరుకుంటాడు.. ఆ రోజున పగలు, రాత్రి నిమిషం ఘడియ, విఘడియల తేడా లేకుండా సరి సమానంగా ఉంటాయి.. ఆషాఢ శుద్ధ ఏకాదశిని తొలి ఏకాదశి అని శయనైకాదశి అని అంటారు.. ఈ రోజు నుంచే చాతుర్మాస వ్రతం మొదలవుతుంది.. దీనికే మతత్రయ ఏకాదశి అని అంటారు.. ఆషాఢ మాసంలోనే తెలంగాణ ప్రాంతంలో సంప్రదాయమైన బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపు కుంటారు.. మహంకాళి అమ్మవారి కోసం తయారు చేసే భోజనాన్ని బోనంగా సమర్పిస్తారు.. ఇక మన రాష్ట్రంలో అమ్మవారిని ఈ ఆషాఢ మాసంలోనే శాకంబరిగా పూజిస్తారు.. నిత్యం రొటీన్లో ఉండే అమ్మవారిని కాయగూరలు, ఆకుకూరలు, పండ్లు, వేప ఆకులతో అలంకరించి పూజలు చేస్తారు.. విజయవాడలోని కనకదుర్గ అమ్మవారి శాకాంబరీ అలంకారం చూడడానికి రెండు కళ్ళు సరిపోవని భక్తులు చెబుతుంటారు.. చిన్న చిన్న ఆలయాల నుంచి అన్ని అమ్మవార్ల ఆలయాల్లో ఈ ఆషాఢ మాసంలో శాకాంబరీ అలంకారం చేస్తారు..

**కొత్త దంపతులకు ఎడబాటు:-**

ఇక వ్యవసాయ పనులన్నీ ఈ నెలలోనే రైతులు ప్రారంభిస్తారు.. చైత్ర, వైశాఖ మాసాలలో వ్యవసాయ పనులు ఉండవు కాబట్టి ఈ రెండు నెలల్లో వివాహాది శుభ ముహూర్తాలు ఎక్కువగా ఉంటాయి.. ఈ రోజుల్లో కొత్తగా పెళ్లి అయిన అల్లుళ్లు ఆరు నెలల అత్తగారి ఇంట్లో ఉండే సంప్రదాయం ఉండేది.. కష్టపడి వ్యవసాయ పనులు చేయవలసిన యువకులు అత్తవారింట్లో కూర్చొని ఉంటే, సకాలంలో జాగ్రత్తగా జరగవలసిన పనులు జరుగవు.. వర్షాలు తగినట్లుగా విత్తనాలు చల్లుకోనే రోజులు అవి.. ఇప్పటి లాగా కాలువల ద్వారా నీరు లభించేది కాదు.. సరైన సమయంలో విత్తనాలు చల్లక పోతే సంవత్సరమంతా దారిద్ర్యంతో బాధ పడవలసిందే.. అందుకే కొత్త కోడలు పుట్టింట్లోనే ఉండాలి.. అల్లుడు అత్తవారింటికి వెళ్లకూడదు అనే నియమం ఆషాఢంలో విధించారు పెద్దలు.. ఇంటి ధ్యాసతో పనులు సరిగా చేయ్యరని ఆషాఢమాస నియమం పెట్టారు.. అంతేకాకుండా, అనారోగ్య మాసం ఆషాడం, కొత్తనీరు త్రాగటం వల్ల చలి జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు వచ్చే సమయం, స్త్రీలు గర్భం ధరించడానికి మంచి సమయం కాదు.. అనారోగ్య దశాలలోను, అశుభ సమయాలలోనూ, గర్భధారణ జరిగితే ఉత్తమ సంతానం కలగదనే నమ్మకం కూడా ఉంది.. ఇన్ని కారణాల వల్ల ఆషాఢమాసాన్ని కొన్ని పనులకు నిషిద్ధం చేసారు..దీంతో కొత్త దంపతులకు ఈ మాసం ఎడబాటు కలిగిస్తుందని చెప్పవచ్చు.. అందుకే దీనిని శూన్యమాసం అని పిలుస్తారు.. ఆషాఢ మాసం జూన్ నెల 26వ తేదిన ప్రారంభమై జూలై 24వ తేదీ అమావాస్యతో ఈ మాసం ముగియనుంది..

## శ్రీశైలం ఆలయ ప్రవేశంలో.. తనిఖీలు ఎక్కడ..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** సూపర్‌వైజర్లు గార్డులకు కేటాయించిన పాయింట్లలో విధులు నిర్వర్తిస్తున్నారా లేదా అనే తనీఖీలు లేనప్పుడు ఎవరిదారి వారిదే అన్న చందంలా మారడం క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది.ఇది అంతా సీనియర్ సెక్యూర్యుటి గార్డులు పనితీరు అంటున్నారు క్షేత్రవాసులు.ఉద్యోగం పట్ల భాధ్యతగా ఉండాలనుకునేవారు కొందరైతే మరికొందరు తమకు పలుకుబడి ఉంది కదా తమను కదిలిచ్చేవారేవరు ఉన్నారు అనే వారు ఇంకొందరు.గార్డులపైన ఉండే కొందరు సూపర్‌వైజర్ల జాడే కానారాదు అంటారు గార్డులు.ఇంకో రకమైన సూపర్‌వైజర్లు మాత్రం విధులకు హాజరవుతారుకాని యూనిఫాం లేకుండా దర్జాగా ఇలా వచ్చి అలా పోతారు అన్నట్లుగానే వ్యవహారిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు.ఈ సమస్యలని న్నంటికి సరైయిన చీఫ్ సెక్యూర్యుటి ఆధికారి లేకపోవడం అంటారు మరికొందరు.పర్యవేక్షణ లోపం కొట్టోచ్చినట్లు ఉండడంతోనే ఈ సెక్యూర్యుటి సిబ్బంది అడిందే అట పాడిందే పాట అన్న సామేతలా సాగుతుందంటారు క్షేత్రవాసులు.ఏండ్ల తరబడి భద్రతకు సంబందించి ఛీఫ్‌సెక్యూరు ్యటి ఆధికారి లేకపోవడం ఒకటైతే,అ స్థానంలో దేవస్థానం పర్యవేక్షకులనే తాత్కలికంగా వారికి చీఫ్‌సెక్యూర్యుటి ఆధికారిగా భాధ్యతలను అప్పగించడం గమనార్హం.తమకు సంబందించని విధులు తమకు అప్పగించడంపై ఒకింత అసంతృప్తి తోనే మొక్కుబడిగా విధులు కొనసాగించడం జరుగుతున్నట్లు విమర్శలు వినబడుచున్నాయి. శ్రీశైలదేవస్థానం ఆలయ భద్రతకు సంబందించి,సెక్యూర్యుటి గార్డులు,సూపర్‌వైజర్లు సరిగా విధులను నిర్వర్తింపజేసేందుకు జవాబుదారితనంతో పర్యవేక్షించే చీఫ్‌సెక్యూర్యుటి ఆధికారి నియమకం జరుగుతుంది అన్న ప్రశ్నలకు గడచిన ఏండ్లే జవాబు చెప్పాలి.నూతనంగా చీఫ్ సెక్యూర్యుటి ఆధికారి అనేది ఎదురు చూపులకే పరిమితమోవుతుందేమో...? క్షేత్రంకు శ్రీశైల మల్లన్న దర్శించుకునేందుకు రోజురోజుకు భక్తులు సంఖ్యా పెరుగుతునే ఉంది.అదే విధంగా విఐపిలు, వివిఐపిలు కూడా శ్రీస్వామిఅమ్మవార్ల దర్శనం కొరకు వస్తుపోతుంటారు.క్షేత్రం భద్రత,తనీఖీలు సరియైన రితిలో లేకపోతే అనుకోని రితిలో సంఘటనలు ఏమైన జరిగితే ఎవరు జవాబుదారి అవుతారు.ఇటివలి కాలంలో వెలుగు చూసిన తుపాకీ బుల్లేట్లు,బాంబులు,ఎరుపురంగు కలిగిన గుడ్డ,కవరు అకస్మత్తుగా వెలుగు చూడడం ఒకింత ఆందోళన కలిగించే విషయంగా క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు ఆలయ భద్రతపైన హాడావుడి కాకుండా క్షేత్ర భద్రతపై కూటమి ప్రభుత్వం,దేవదాయశాఖ ఉన్నతాధికారులు,దేవస్థానం ఉన్నతాధికారి దృష్టి సారించి నూతన భద్రత అధికారిని నియమిస్తే ఒక జవాబుదారితనంతో విధులను నిర్వర్తిస్తు,సిబ్బందిని విధులను నిర్వర్తింపజేయిస్తు భద్రత అనేది తమ వంతు బాధ్యతగా బావిండం జరుగుతుందని మల్లన్న భక్తులు కొరుతున్నారు.

## తుంగభద్ర జలాశయంలో 80 టీఎంసీల నీటి నిల్వ చేయాలని నిర్ణయం

**(మొదటి పేజీ తరువాయి ) :** ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.నారాయణ్ నాయక్ సూపరింటెండెంట్ ఇంజనీర్ తుంగభద్ర బోర్డుఈ నేపథ్యంలో, రిజర్వాయర్ యొక్క 33 గేట్లను మార్చడానికి గుజరాత్‌కు చెందిన హార్డ్‌వేర్ టూల్స్ అండ్ మెషినరీ కంపెనీకి ఇప్పటికే టెండర్ లభించింది.ఆ కంపెనీ ఇప్పటికే గడగ్‌లో 19వ క్రెస్ట్ గేట్‌ను తయారు చేసి తుంగభద్ర జలాశయానికి తీసుకువచ్చింది. ఇప్పుడు జలాశయం ఇన్‌ఫ్లో బాగా ఉండటం మరియు నీటి నిల్వ 46.290 టీఎంసీలు కావడంతో, నీరు తగ్గిన తర్వాత అక్టోబర్ లేదా నవంబర్‌లో 19వ గేట్‌ను ఏర్పాటు చేయాలని తుంగభద్ర బోర్డు నిర్ణయించింది.గత సంవత్సరం తుంగభద్ర జలాశయంలో కేవలం 5.462 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉంది. ఈ సంవత్సరం 46.290 టీఎంసీల నీరు నిల్వ ఉంది. గత 10 సంవత్సరాల సగటును తీసుకుంటే 16.615 టీఎంసీల నీరు నిల్వ ఉంది. అయితే, ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో నీరు నిల్వ ఉంది. ఇదిలా ఉండగా, జలాశయం గేట్లు తెరిచి ఉండటంతో, ఇన్‌ఫ్లో గణనీయంగా పెరిగితే, తప్పనిసరిగా నదిలోకి నీటిని విడుదల చేయాల్సి ఉంటుందని బోర్డు వర్గాలు తెలిపాయి.

## రిటైర్డు ఉద్యోగుల హక్కుల హరణం.. శేషజీవితం ఎలా..!?

**(మొదటి పేజీ తరువాయి ) :** ప్రభుత్వాలు ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విదానాలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నో ఉన్నత చదువులు చదివి 3035 ఏళ్ళ పాటు ప్రభుత్వ సేవలు అదించిన ఉద్యోగుల పట్ల ప్రభుత్వాల తీరు పై నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాప్రతినిదులకు జీతాలు, పెన్షన్లు, ఇతర సౌకర్యాలు ఎందుకని ప్రశ్నలు సంధిస్తున్నారు. పార్లమెంట్, రాజ్యసభ, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, మాజీలకు జీతాలు, పెన్షన్లు ఎందకని పెన్షనర్ల సంఘం కర్నూలు జిల్లా కన్వీనర్, మాజి ఎపి.ఎన్. జీ.ఓ జాయింట్ సెక్రటరీ కుబేరస్వామి ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగుల హక్కులను కాలరాసి, ప్రజాప్రతినిధుల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వాల ద్వంద్వ విధానాలపై కోర్టుకు ఎక్కనున్నట్లు కుబేర స్వామి "ప్రభాత వార్త ప్రతినిధితో" మాట్లాడుతూ స్పష్టం చేశారు.సి.పి.ఎస్ రద్దు కథ కంచికే క్నాట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సి.పి.ఎస్)ను రద్దు చేయాలని ఉద్యోగులు చేస్తున్న ఆందోళన అరణ్యరోధనగ మారింది. ప్రభుత్వాలు పట్టించుకునే పరిస్థితి కనపడటం లేదు. ఎన్నికల ముందు పార్టీలు సి.పి. ఎస్ ను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ఎన్నికలయ్యాక పట్టించుకున్న పాపాన పోలేదు. 2019 లో జరిగిన ఎన్నికలకు ముందు వై.సి.పి అదినేత వై.ఎస్. జగన్ సి.పి.ఎస్ ను రద్దు చేసి తీరతామని నమ్మబలికారు. జగన్ మాటలను నమ్మిన ఉద్యోగులు గంపగుత్తగ ప్యాను కు ఓటేసి గెలిపించారు. జగన్ అయిదేళ్లలో దాని ఊసేత్త లేదు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సి.పి.ఎస్. ను రద్దు చేసి ఓ.పి.ఎస్ ను అమలు చేస్తుందనే నమ్మకం లేదంటున్నాయి ఉద్యోగ వర్గాలు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగులకు తీరని అన్యాయం తలపెడుతున్నాయని రిటైర్డ్ ఉపాద్యాయులు, డి.టి.ఎఫ్ మాజీ నాయకులు కె .బజారప్ప విమర్శించారు. సి.పి.ఎస్ ను రద్దుచేసి ఓ.పి.ఎస్ ను ఆమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేరల తదితర రాష్ట్రాల్లో ఓ.పి.ఎస్ నే అమలు చేస్తున్నాయన్నారు.

## తరగతుల విలీనం ఆపాలి

**- ఏఐఎస్ఎఫ్ నాయకుల డిమాండ్**




**మంత్రాలయం, జూన్26, ప్రభాతవార్త;** తరగతుల విలీనం ఆపాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ డిమాండ్ చేశారు. గురువారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంపీపీ పాఠశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ధర్నా చేపట్టారు. తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న పిల్లలు స్కూల్ మెర్జ్ చేయడంతో ద్వారా ఎలిమెంటరీ విద్యను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఎలిమెంటరీ పాఠశాలలను కూడా నడిపేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తల్లికి వందనం పథకం రాని వారికి వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అరుణాచారి, వీరేష్, దివాకర్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐసిడియస్ ప్రాజెక్టుకు సూపర్‌వైజర్ల కొరత

**పత్తికొండ, జూన్ 26, ప్రభాతవార్త:**




పత్తికొండ నియోజకవర్గం కేంద్రంలోని ప్రాజెక్టు పరిధిలో ఉన్న తుగ్గలి, మద్దికెర,పత్తికొండ మండలాలల్లో సూపర్‌వైజర్లు లేక పోవడంతో పరిపాలన విభాగం కుంటుపడే అవకాశం ఉంది. ఎనిమిది సెక్టార్లు 187 అంగన్వాడీ కేంద్రాలు మూడు మండలాల్లోల ఒక్కోక్క సెక్టార్‌కు 25 కేంద్రాఉ ఉన్నప్పటికి సూపర్‌వైజర్లు మాత్రం ఇద్దరే ఉండడంతో పర్యవేక్షించే అవకాశాలు లేక పోవడంతో ఇష్టాను సారంగా కేంద్రాలు నడుస్తున్నాయి. ప్రభుత్వ నిర్లక్ష్యంపై విమర్శలు వినిపిస్తున్నాయి. కావున సంభంధిత జిల్లా అధికారులు స్పందించి వెంటనే సూపర్‌వైజర్ల నియామకం చేపట్టాలని ప్రజాల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## జడ్పీహెచ్ హైస్కూల్లో ఫర్నిచర్ దొంగతనం

**: వాచ్మెన్ నిర్లక్షయ వైఖరి, నిదానంగా వెలుగులోకి : పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన హెడ్మాస్టర్**

**చిప్పగిరి, జూన్, 26, ప్రభాతవార్త :**




మండల కేంద్రమైన చిప్పగిరి జడ్పిహెచ్ హైస్కూల్లో పర్నిచర్ దొంగతనం నిదానంగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న హెడ్మాస్టర్ లతీఫ్, ఉపాధ్యాయులు గురువారం చిప్పగిరి పోలీస్ స్టేషన్ చేరుకొని ఫిర్యాదు చేశారు. ఈ నెలలో గుర్తుతెలియని వ్యక్తులు ఫర్నిచర్ ను 15 బెంచీల వరకు ఎత్తుకెళ్లినట్లు హెడ్మాస్టర్ లతీఫ్ విలేకరులకు తెలిపారు. మిగతా ఫర్నిచర్ ను ధ్వంసం కూడా చేసినట్లు పేర్కొన్నారు. వాచ్మెన్ నిర్లక్షయ వైఖరి ఫర్నిచర్ ధ్వంసం కావడానికి కారణమని మండల ప్రజలు పేర్కొంటున్నారు. ఫర్నిచర్ ధ్వంసం చేశారా? ఎత్తుకెళ్లారా? లేదా ఎవరికైనా అమ్మేశారా? అన్న కోణాల్లో పలువురు ప్రజలు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ మాట్లాడుతూ, ఫర్నిచర్ దొంగతనం అయిందని తెలుసుకొని పోలీస్ స్టేషన్ ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సులువాయి,సమ్మతగేరి గ్రామలలో కమిటీలు ఏర్పాటు

**హోళగుంద, జూన్, 26, ప్రభాతవార్త :**



సుళువాయి సమ్మాతగేరి నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు ఎమ్మార్పీఎస్ హుళగుంద మండలం ఇంచార్జి కెంచప్ప అన్నారు ఈ సందర్భంగా మండల ఇన్చార్జి కెంచప్ప ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జూలై 7న జరగబోయే ఆవిర్భావ దినోత్సవం ను మరియు ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించి పండగ వాతావరణంలా ఆవిర్బావ దినోత్సవం జరుపుకోవాలని వారు కోరారు అనంతరం సమ్మతగేరి సులువాయి గ్రామాలలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు సమ్మతగేరి కమిటీ అధ్యక్షుడిగా: మదేవ ప్పవర్కింగ్ ప్రెసిడెంట్: మారేష్ ఉపాధ్యక్షులు: మహేష్ కార్యదర్శులు: సుంక న్నప్రధాన కార్యదర్శి: ఎల్ల ప్పకోశధికారి: సురేష్ ప్రచార కార్యదర్శి: ఉరుకుంద, మహేం ద్రకార్యవర్గ సభ్యులు మారెప్ప, ఉచ్చిరప్ప, హనుమంతు, మహేష్ సులువాయి కమిటీ అధ్యక్షులు: మల్లికార్జు నవర్కింగ్ ప్రెసిడెంట్: విజయ్ ఉపాధ్యక్షులు: శేఖ న్నకార్యదర్శి: అజయ్ ప్రధాన కార్యదర్శి: మల్ల ప్పకోశాధికారి: శివరాజ్ ప్రచార కార్యదర్శి: ఎర్రి స్వామి కార్యవర్గ సభ్యులు రామప్ప, గాదిలింగ, ఆనందు, నాగరాజుఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దేవప్ప, నాగరకన్వి వెంకటేష్, కల్లప్ప మృతుంజయ ఉన్నటువంటి ఎమ్మార్పీఎస్ నాయకులు గిరప్ప, గాదిలింగ, తిక్కన, పరమేష్ పాల్గొనడం జరిగిందన్నారు

## క్షయ వ్యాధి నిర్మూలన చేద్దాం

**: గిరిజన విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన**

**ఆత్మకూరు, జూన్26, ప్రభాతవార్త:**



టిబి రహిత భారత్ కొరకు ప్రజలు సహకరించాలని వైద్యులు సయ్యద్ ఉమిరా, టిబి యూనిట్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ కల్తూరి పెద్ద మస్తానయ్య లు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నందు గిరిజన ప్రజలకు, విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జ్వరము, గళ్ళలో రక్తం పడడం, బరువు తగ్గడం, ఆకలి కాకపోవడం, సాయంత్రం పూట చెమటలు పట్టడం, చిన్న పిల్లలు బరువు పెరగకపోవడం, ఏదైనా రోగం చాలా రోజుల నుండి తగ్గకుండా ఉన్నటువంటి వాళ్ళు, క్షయ వ్యాది సంబందించిన గల్ల పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్షయ వ్యాది నిర్ధారణ అయిన వెంటనే క్షయ వ్యాది మందులు కొట్టాలచెరువు ప్రధామిక ఆరోగ్య కేంద్రం వైద్యులు గోపాల్ నాయక్, సయ్యద్ ఉమిర సూచనల మేరకు కోర్సు తీసుకొని సిపిఐసి గళ్ల పరీక్షలు చేయించుకోవాలన్నారు. వైద్యశాఖ సూచించిన విషయాలను జాగ్రత్తగా పాటించడం వలన క్షయ వ్యాది నివారించవచ్చు అన్నారు. డిప్యూటి హెల్త్ ఎడ్యుకేటర్ ధనలక్ష్మి, మల్టీ పర్పస్ హెల్త్ సూపర్‌వైజర్ సరోజమ్మ, కమ్యూటి హెల్త్ ఆఫీసర్ రామతులసి, ఆరోగ్య కార్యకర్త వసుంధర, టి.లక్ష్మిదేవి, డెటా ఎంట్రీ ఆపరేటర్ శ్రీహరి, పైలెట్ రఫీక్, ఉపాధ్యాయులు రామ దస్తగిరి, రాధబాయి, తదితరులు పాల్గొన్నారు.

## నట్టలనివారణ మందులు వేయించాలి

**చాగలమర్రి, జూన్ 26, ప్రభాతవార్త :**



గొర్రెలకు, మేకలకు రైతులు తప్పనిసరిగా నట్టలనివారణ మందులు వేయించాలని పశువైద్యాధికారులు దీపాకుమారి, రవీంద్రారెడ్డిలు తెలియజేశారు. గురువారం మండలంలోని చాగలమర్రి, నగళ్లపాడు గ్రామాల్లో డీవార్మింగ్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా చాగలమర్రిలో 450, చిన్నవంగలిలో 650, నగళ్లపాడులో 700గొర్రెలు, మేకలకు నట్టలనివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్టలనివారణ మందులు వేయించడం వల్ల అనారోగ్యం బారిన పడకుండ ఉండటంతో పాటు శరీరబరువు పెరగడం వలన రైతులకు ఆదాయం సమకూరుతుందన్నారు. జూన్ 26 నుంచి జూలై 10వరకు నట్టలనివారణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మేకల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ఏ మహబుబ్‌బాష, సిబ్బంది సుమతి, గ్రామ పశుసంవర్ధక సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంతకందాలలో కార్డెన్ సెర్చ్

**వెలుగోడు, జూన్ 26, ప్రభాతవార్తః**



మండల పరిధిలోని గుంతకందాల గ్రామంలో గురవారం వెలుగోడు ఎస్ఐ బి సురేష్, పాముల పాడు ఎస్ఐ సురేష్ సిబ్బందితో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానస్పద వాహనాలను తనిఖీ చేయడం జరిగిందన్నారు. గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్న మేలు మద్దిలేటి నుండి 19 మద్యం బాటిల్స్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసి అరెస్టుచేశామని వారు తెలిపారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవం.

**ఆదోని, జూన్ 26, ప్రభాతవార్త:**



ఆదోని పట్టణంలోని ఏపీడబ్ల్యూజేఎఫ్ పట్టణ గౌరవ అధ్యక్ష, అధ్యక్షుడు నాగరాజు, బసవరాజు ఆధ్వర్యంలో సంఘం ప్రధాన కార్యదర్శిగా గురువారం ఏకగ్రీవం జరిగింది. ఈ మేరకు స్థానిక కార్యాలయంలో ఏపీ డబ్ల్యూజేఎఫ్ ప్రధాన కార్యదర్శిగా చంద్ర మోహన్ ను కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇంతకు ముందు మునెప్ప ప్రజాశక్తి విలేకరు ఈ స్థానంలో ఉండగా అనివారణకారణాలవల్ల ఆయన బయటికి వెళ్లాడు. దీంతో చంద్రమోహన్ ను ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ పదవిని ఇచ్చినందుకు తన బాధ్యతగా జర్నలిస్టు సమస్యలపై పోరాడతానని, అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని తెలియజేశారు. సమావేశంలో ఉపాధ్యక్షులు ఉరుకుందప్ప, విజయ్, కార్యవర్గ సభ్యులు బీమా, రమేష్ రెడ్డి, తిమ్మప్ప, రఘునాథ్ రెడ్డి, చంద్ర, వీరేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి-ఎంఇఓ-I ఇందిర

**వెల్దుర్తి, జూన్26, ప్రభాతవార్త:**



విద్యార్థులకు వంట ఏజెన్సీ నిర్వాహకులచే వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని ఎంఇఓ-1 ఇందిర అన్నారు. మండలంలోని మదార్‌పురం ఎంపిపిఎస్ పాఠశాలను గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్నభోజనాన్ని రుచి చూశారు.ఆమె తనిఖీ చేస్తున్న తరుణంలో అక్కడకు 1వ తరగతి చేరే ఒదుకు వచ్చిన బాలున్ని చేర్చుకున్నారు.

## పనుల్లో నాణ్యత పాటించాలి

**- ఎల్ఎల్‌సీ ఏఈ ఈశ్వర్**

**హాలహర్వి, జూన్26, ప్రభాతవార్త;**



ఎల్ఎల్‌సీ కాలువ పరిధిలో ఉన్న పిల్ల కాలువ పనుల్లో నాణ్యత పాటించాలని ఎల్ఎల్‌సీ ఏఈ ఈశ్వర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బాపురం గ్రామం దగ్గర పిల్ల కాలువ మరమ్మతు పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 46వ డిస్టిబ్యూటర్ పరిధిలో పిల్ల కాలువ కంట్రోల్ పాయింట్ కాలువకు రూ.5 లక్షలు నిధులు మంజూరైనట్లు చెప్పారు. త్వరలో పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనుల్లో నాణ్యత పాటించాలన్నారు.

## ఎరిగేరిలో పాఠశాల అదనపు గది నిర్మాణానికి భూమిపూజ

**కౌతాళం, జూన్26, ప్రభాతవార్త;**



మండలంలోని ఎరిగేరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నూతన అదనపు గది నిర్మాణానికి గ్రామపెద్దల సమక్షంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రమేష్‌నాయుడు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి దాదాపు 200 అడ్మిషన్లు జరిగాయన్నారు. అలాగే ఇన్ని అడ్మిషన్లు అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అడ్మిషన్లలో టీచర్ల ప్రాధాన్యత కూడా ఉన్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య, భోజనం అందుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌వ్యతిరేకంగా ర్యాలీ

**పత్తికొండ, జూన్ 26, ప్రభాతవార్త:**




డ్రగ్స్‌కు వ్యతిరేకంగా స్తానిక ప్రతిభ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ఆర్డీవో భరత్‌నాయక్, డియస్పీ వెంకట రామయ్య ఆధ్వర ్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు యువత మెరుగైన భవిషత్తు కోసం కష్టపడాలని, రాష్ట్రంలో డ్రగ్స్‌ను అరికట్టాలని మందు తాగడం వలన తమ ప్రాణాలకే ముప్పు అని పలు అంశాలపై అవగాహన కల్గించారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ ప్రాజెక్ట అధికారి లలలిత, సూపర్‌వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుద్యోగభృతి సాధనకై ఉద్యమిద్దాం

**- ఏఐవైఎఫ్ నాయకుల పిలుపు**

**దేవనకొండ, జూన్26, ప్రభాతవార్త;**



కూటమి ప్రభుత్వం యేడాది పాలనలో నిరుద్యోగులకు చేసిందేమీ లేదని, నిరుద్యోగ భృతి సాధనకై ఉద్యమించాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సి.రమేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు రవికుమార్, రామాంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం దేవనకొండలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు. నిరుద్యోగులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగభృతి ఇస్తామని చెప్పి నేటికీ అమలు చేయలేదన్నారు. దీంతో నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వశాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ప్రభుత్వంపై పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు నరేష్, రఫీ, చంద్ర, రవి పాల్గొన్నారు.

## మొహారం వేడుకలకు అనుమతులు తప్పనిసరి-ఎస్సై

**తుగ్గలి, జూన్ 26, ప్రభాతవార్త:**



త్వరలో జొన్నగిరి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగే మొహారం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని ఎస్సై మల్లికార్జున తెలిపారు. గురువారం జరిఇగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు గ్రామాల్లో అందరు వేడుకలు ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా జరుపుకోవాలని, నిభంధనలు అతిక్రమిస్తే చర్యఉ తప్పవని ఆయన హెచ్చరించారు.

## కాటాలకు ప్రభుత్వ ముద్ర వేయించుకోవాలి

**- తూనికల కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్‌గౌస్**

**దేవనకొండ, జూన్26, ప్రభాతవార్త;**

ఎలక్ట్రానిక్ కాటాలకు, తూకాలు చేసే రాళ్లు, తక్కెడలకు తప్పనిసరిగా ప్రభుత్వ ముద్ర వేయించుకోవాలని తూనికల కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్‌గౌస్ గురువారం అన్నారు. ఎలక్ట్రానిక్ కాటాలకు సంవత్సరానికి ఒకసారి, రాళ్లకు, రెండు సంవత్సరాలకు ఒకసారి ముద్ర తప్పనిసరిగా వేయించాలన్నారు. తూకాల్లో తేడాలు వేస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ విషయంలో రేషన్‌షాపుల డీలర్లు అలసత్వం చేయరాదన్నారు.

## అత్యాచారం కేసులో ముద్దాయికి జరిమాన, జైలు శిక్ష

**బనగానపల్లె, జూన్ 26, ప్రభాతవార్తః**



మైనర్ బాలికపై అత్యాచారం కేసులో గుడిసె రుద్రేష్ అనే ముద్దాయికి 20 సంవత ్సరాల జైలు శిక్ష మరియు రూ.50 వేలు జరిమాన విధించినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల మేరకు బనగానపల్లె మండలం తమడపల్లె గ్రామంలోని సుంకులమ్మ ఆలయ సమీపంలో లక్ష్మీకళ్యాణి కూతురు అడుకుంటూ ఉండగా తమడపల్లె గ్రామానికి చెందిన మాల గుడిసె రుద్రేష్ మైనర్ బాలికపై అత్యాచారం చేసినాడని తెలిపి లక్ష్మీకళ్యాణి గుడిసె రుద్రేష్‌పై ఇచ్చిన రిపోర్టుమేరకు అప్పటి ఎస్ఐ మహేష్‌కుమార్ ఎఫ్ఐ నమోదుచేయడం జరిగిందన్నారు. అప్పటి డోన్ డిఎస్పీ వి నరసింహారెడ్డి కేసును అన్నికోణాల్లో క్షుణ ్ణంగా దర్యాప్తు చేసి ముద్దాయి అనే మాల రుద్రేష్‌ను అరెస్టుచేసి రిమాండ్‌కు పంపగా తదనంతరం అప్పటి సబ్‌డివిజనల్ పోలీస్ అఫీసర్ వై శ్రీనివాసరెడ్డి దర్యాప్తు కొనసాగించగా 09-01-2021 కర్నూలు జిల్లా కోర్టు నందు మొత్తం 24 మంది సాక్షులతో చార్జిషిట్ చేయడం జరిగిందన్నారు. కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, డోన్ డిఎస్పీ శ్రీనివాస్ వారి పర్యవేక్షణలో బనగానపల్లె టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బనగానపల్లె పోలీస్‌వారు సరైన సాక్ష్యాదారాలు కోర్టుకు సమర్పించగా సదరు కేసుకు సంబంధించి స్పెషల్ పబ్లిక్ ప్రాసూక్యూటర్ ఫోక్స్ కోర్టు సివి శ్రీనివాసులు వాదనలు వినిపించగా జిల్లా మరియు సెషన్స్ జడ్జీ ఫోక్సో కోర్టు కర్నూలు వారు విచారణ అనంతరం నేరం రుజువు కావడంతో ముద్దాయి అయిన రుద్రేష్‌కు 20 సంవత ్సరాలు జైలు శిక్ష మరియు రూ.50 వేలు జరిమానా విధిస్తు తీర్పు నిచ్చినట్లు తెలిపారు. క్రమం తప్పకుండా సాక్ష్యులను పబ్లిక్ ప్రాస్యుక్యూటర్ ద్వారా హాజరుపరిచేలా చేసిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె ప్రవీణ్‌కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ డి దుగ్గిరెడ్డి, బనగానపల్లె కోర్టు ఎఎస్ఐ జె సుబ్బారెడ్డి వారిని నంద్యాల జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## తూనికల కొలతల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**- ఇన్‌స్పెక్టర్ నాగరాజు**

**బేతంచెర్ల, జూన్ 26, ప్రభాతవార్తః**

వ్యాపారులు దుకాణ నిర్వాహకులు తూనికలు, కొలతల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తూనికల కొలతల ఇన్‌స్పెక్టర్ నాగరాజు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని వివిధ దుకాణాలను తనిఖీచేసి 7 కేసులను నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా రెండు కిరాణం, వందెమార్టు సూపర్ మార్కెట్, హార్డ్‌వేర్ షాపు, మరో బట్టల దుకాణంతో పాటు మరో రెండుదుకాణాల్లో తనిఖీలు నిర్వహించి అక్రమాలను గుర్తించి కేసులు నమోదుచేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో తూనికల కొలతల విషయంలో అక్రమాలకు పాల్పడితే భారీ జరిమానాలతో పాటు చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈయనతో పాటు సిబ్బంది ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర



**నంద్యాల టెక్కె, 26 జూన్, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలకపాత్ర అని ఎంపీడీఓ సుగుణ శ్రీ పేర్కొన్నారు. నంద్యాల మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవనంలో గత మూడురోజులుగా నిర్వహించిన మహిళా సర్పంచుల శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. నంద్యాల ఎంపీపీ శెట్టి ప్రభాకర్ నేతృత్వంలో ఎంపీడీఓ సుగుణ శ్రీ, ఈఓఆర్డీ నాగజ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈశిక్షణా తరగతుల్లో నంద్యాల డివిజనులోని పాణ్యం, మహానంది, గడివేముల, శిరివెళ్ల, గోస్పాడు, సంజామల, నంద్యాల మండలాల పరిధిలోని గ్రామాల సర్పంచులకు మూడురోజుల పాటు శిక్షణా తరగతులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్‌జీఎస్‌ఏ యాక్షన్ ప్లానింగ్ 2025-26 ప్రణాళికలో భాగంగా జూన్ 24వ తేది నుండి 26వ తేది వరకు మహిళా సర్పంచులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. శిక్షణా తరగతులకు శిక్షకులుగా వ్యవహరించిన సంజామల డిప్యూటీ ఎంపీడీఓ రాధికారెడ్డి, రీసోర్స్ పర్సన్ దస్తగిరి బాషా, నిర్డ్ సంస్థ ప్రతినిధి నాగేశ్వరరావులు సర్పంచుల విధులు, గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర, పారిశుద్ధ్యం, వైద్యం, విద్య, తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు.

**ఆసక్తి చూపని మహిళా సర్పంచులు:**

గత మూడురోజులుగా నంద్యాల ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా సర్పంచులకు నిర్వహించిన శిక్షణా తరగతుల్లో పాల్గొనడానికి చాలామంది మహిళా సర్పంచులు ఆసక్తి చూపలేదు. నంద్యాల డివిజను పరిధిలోని ఏడ మండలాలకు చెందిన గ్రామాలల్లో 65మంది మహిళా సర్పంచులు ఉండగా శిక్షణా తరగతుల్లో పాల్గొన్నవారు మాత్రం అతి తక్కువ మంది మాత్రమే. కొందరు అనారోగ్యం, ఇతరత్రా కారణాలు చూపుతూ శిక్షణా తరగతులకు గైర్హాజరయ్యారు.

# గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**-డిడి రమణయ్య**



**రుద్రవరం, జూన్ 26, ప్రభాతవార్త :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందును గురువారం నుంచి పంపిణీ చేస్తున్నట్లు పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు రమణయ్య తెలిపారు. గురువారం మండలకేంద్రమైన రుద్రవరం అటవీ కార్యాలయం సమీపంలో రమణయ్య అనే రైతు గొర్రెలను పరీక్షించి నట్టలనివారణ మందులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ పాడిపరిశ్రమను నమ్ముకుని జీవిస్తున్న రైతులు జీవనాభివృద్ధి చేందేందుకు రాష్ట్రప్రభుత్వం నట్టల నివారణ మందును అందజేస్తున్నదన్నారు. దీంతో సన్నజీవాలైన గొర్రెలు, మేకల ఎదుగదల పెరిగి జీవాలలో రోగనిరోధకశక్తి ఎదుగుదల చెందుతుందన్నారు. గురువారం నుంచి 15రోజుల పాటు నట్టలనివారణ మందులను జీవాలకు వేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నట్టల నివారణ మందును సంవత్సరానికి నాలుగుసార్లు వేస్తామని రమణయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి మనోరంజన్‌ప్రతాప్, ఎహెచ్‌ఓలు గోపాలమిత్ర, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**రుద్రవరం, జూన్ 26, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన రుద్రవరంలోని బలిజపేటకు చెందిన సుబ్రమణ్యం(54) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈనెల 21న సుబ్రమణ్యం మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వలేదని గొంతుకు ఉరివేసుకున్నాడన్నారు. గమనించిన కుటుంబీకులు వేలాడుతున్న అతనిని క్రిందకు దించి చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందాడన్నారు. మృతునికి ఇద్దకు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారన్నారు. మృతుని భార్య లక్ష్మీదేవి ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల



**నంద్యాల టెక్కె, 26 జూన్, ప్రభాతవార్త:** నట్టల నివారణతో జీవాల్లో ఎదుగుదల ఉంటుందని పాండురంగాపురం పశు వైద్యాధికారిణి టి.విజయ లక్ష్మి పేర్కొన్నారు. జీవాల్లో నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా గురువారం చాపిరేవుల గ్రామంలో ఉచిత నట్ట నివారణ మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించి జీవాలకు నట్ట నివారణ మందును తాగించారు. ఈసందర్భంగా పశు వైద్యాధికారిణి విజయలక్ష్మి మాట్లాడుతూ నట్ట నివారణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 700 గొర్రెలు, మేకలకు మందును తాగించామన్నారు. ఈ మందును జీవాలకు తాగించడం వల్ల జీవాలు ఆరోగ్యంగా, బలంగా, చురుకుగా ఉంటాయని అలాగే వ్యాధి నిరోధక శక్తి పెరిగి ఇతర వ్యాధులు సోకే అవకాశాలు జీవాల్లో తగ్గుతాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్ 26వ తేది నుండి జూలై 10వ తేది వరకు ఈకార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పశు వైద్య సహాయకులు హరికుమార్, కానాల జేవీఓ శ్రీనివాసులు, గ్రామ నాయకులు టి.భూపాల్‌రెడ్డి, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# 28న స్వర్ణామృత ప్రాసనం మందు పంపిణీ

- ఏర్పాట్లు పూర్తి చేసిన అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా
- స్వర్ణామృత మందును సద్వినియోగం చేసుకోవాలని పిలుపు



**ఆదోనిలీగల్, జూన్26, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఈనెల 28వ తేదీన(శనివారం) ఉదయం 6 గంటల నుంచి దాత, ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్ స్వర్ణామృత ప్రాసనం మందు పంపిణీ చేస్తున్నట్లు అవోపా పట్టణాధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్‌గుప్తా గురువారం తెలిపారు. ఆరు నెలల నుంచి 16 యేళ్లలోపు పిల్లలకు ఉచితంగా ఈ మందును అందిస్తున్నట్లు చెప్పారు. కొత్తగా స్వర్ణామృతం మందును తీసుకునే వారు 9849478178 నంబర్‌ను సంప్రదించి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. మందు పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆదోని లయన్స్ క్లబ్‌కు ఉత్తమ క్లబ్ అవార్డు..

- వంకదారు శ్రీనాథ్‌గుప్తా ఖాతాలో మరో అవార్డు
- జోన్ లెవెల్ ఉత్తమ క్లబ్ కార్యదర్శిగా అవార్డు అందుకున్న వంకదారు శ్రీనాథ్‌గుప్తా..
- ఇప్పటికే సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పలు అవార్డులు అందుకున్న శ్రీనాథ్‌గుప్తా



**ఆదోనిలీగల్, జూన్26, ప్రభాతవార్త;** ఆదోని లయన్స్ క్లబ్‌కు ఉత్తమ క్లబ్ అవార్డు లభించింది. ఆదోని లయన్స క్లబ్‌కు జోన్ లెవెల్ ఉత్తమ క్లబ్ కార్యదర్శిగా అవార్డు అందుకుంటున్న వంకదారు శ్రీనాథ్‌గుప్తా బుధవారం తెలిపారు. ఈ అవార్డును కర్నూలు ఐఎంఏ భవన్‌లో అట్టహాసంగా జరిగిన లయన్స్ క్లబ్ రీజన్ మీటింగ్‌లో రీజినల్ చైర్మన్ డా.రాహుల్, జోన్ చైర్మన్ ప్రభాకర్ చేతులమీదుగా అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, పూర్వ గవర్నర్లు డాక్టర్ బాల మద్దయ్య, దుర్గా నాగేశ్వరరావు, సౌత్ మల్టిపుల్ చైర్మన్ ప్రసాద్, డా.రవికృష్ణ తదితరులు హాజరయ్యారన్నారు. పలు సేవా కార్యక్రమాల్లో చురుగ్గా ముందుకెళ్తున్న వంకదారు శ్రీనాథ్‌గుప్తాకు పలు అవార్డులను పొందారు. సామాజికసేవలో నిరంతరం ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్న వంకదారు శ్రీనాథ్‌గుప్తాకు అవార్డుల పంట పండింది. గతంలో సోషల్ సర్వీసు విభాగంలో గౌరవ డాక్టరేట్ పొందారు. అలాగే బంగారు నంది అవార్డును ఉత్తమ సేవా కేటగిరిలో పొందారు. సోమలరాజు ఫౌండేషన్ ద్వారా భారత సేవారత్న అవార్డును కూడా దక్కించుకున్నారు. ఉత్తమ క్లబ్ అవార్డు రావడంతో వంకదారు శ్రీనాథ్‌గుప్తా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రాకతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు.

# ఇంకా రైతు భరోసా కేంద్రం పేరుతోనే..!

**- పేరు మారినా బోర్డుపై మారని పేర్లు**



**నంద్యాల టెక్కె, 26 జూన్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినప్పటికి కొన్ని చోట్ల వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డులే దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న పథకాల పేర్లు, ప్రభుత్వ శాఖల పేర్ల మార్పుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా వ్యవసాయశాఖలోను పేర్ల మార్పుకు ఆదేశాలు జారీ చేసి రైతు భరోసా కేంద్రం (ఆర్‌బీకే) పేరును రైతు సేవా కేంద్రంగా మారుస్తూ ఉత్త ర్వులు జారీ చేసింది. కాని నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామం లో మాత్రం ఇప్పటికి రైతు భరోసా కేంద్రం (ఆర్‌బీకే) పేరుతోనే బోర్డు దర్శనమిస్తోంది. అంతేకాకుండా కార్యాలయం లోపలి గదిలో కూడా రంగులతో రాయించిన రైతు భరోసా కేంద్రం పేరు అలాగే ఉంది. రైతు భరోసా కేంద్రం పేరు మార్చకుండా అలాగే ఉంచారంటే ప్రభుత్వ ఉత్త ర్వులను అధికారులు ఎలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో...బేఖాతరు చేస్తున్నారో అర్థం చేసుకో వచ్చు. కేంద్రం వీఐని ప్రశ్నించగా గతంలో రైతు భరోసా కేంద్రం పేరు కనపడకుండా పేపర్లు అతికించాం. ఆ పేపర్లు చిరిగిపోవడంతో పేర్లు బయటికి కనపడుతున్నాయని సమాధానం ఇచ్చారు.

# భాష్యం విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**- పిడిఎస్‌యు**




**కర్నూలు విద్య, జూన్ 25, ప్రభాతవార్తః** భాష్యం విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని నగరంలోని డాక్టర్స్ కాలనీలో ఉన్న భాష్యం పాఠశాల యందు ధర్నా నిర్వహించినట్లు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యు) జిల్లా ఉపాధ్యక్షుడు రమణ కుమార్ డిమాండ్ చేశారు. విద్యార్థి తల్లిదండ్రులను మోసం చేస్తు ధనమే ధ్యేయంగా ఫీజుల దోపిడి చేస్తున్న భాష్యం పాఠశాల యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రతి విద్యార్థికి అడ్మిషన్ ఇవ్వాల్సినటువంటి ప్రైవేట్ విద్యాసంస్థలు నేడు నగరంలో ఎంట్రెన్స్ పరీక్ష నిర్వహిస్తు అడ్మిషన్లు చేసుకుంటూ నర్సరీ, ప్రిప్రైమరీ విద్యార్థులకు కూడ పరీక్షల ఒత్తిడి తీసుకువస్తున్న భాష్యం పాఠశాలను తక్షణమే సీజ్‌చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో అంగట్లో సరుకుల్లా పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, బూట్లు, టైలు అమ్ముత్తు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ఫీజులు విచ్చలవిడిగా వసూలు చేస్తున్నారన్నారు. విద్యాధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో నాయకులు, నగర అధ్యక్ష కార్యదర్శులు దామోదర్, అస్లాం బాషా, విష్ణు, రఘు, అజయ్ తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ పదార్థాలను నిర్మూలిద్దాం




**ప్యాపిలి, జూన్26,ప్రభాత వార్త:** డ్రగ్స్ పదార్థాలను పూర్తిగా నిర్మూలిద్దామని సీఐ వెంకట్రామిరెడ్డి అన్నారు. ప్యాపిలిలో నషా ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం విద్యార్థి, విద్యార్థినిలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు విక్రయాలు, సేవించిన వారి వివరాలను 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సహకరించాలని కోరారు. మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. యువత విదేశీ సంస్కృతి పేరుతో డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు అమ్మే వారితో పాటు సేవించే వారిపై కూడ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాలీలో ఎస్సై మధుసూదన్, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం : ప్రదీప్ రెడ్డి



**పెద్దకడబూరు జూన్ 26 ప్రభాతవార్త :** మండల పరిధిలో బాపులదొడ్డి గ్రామానికి చెందిన సీనియర్ వైసీపీ కార్యకర్త మురవణి నర్సిరెడ్డి (61) గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని ఆయన కుటుంబానికి వైసీపీ పార్టీ అండగా ఉంటుందని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి తనయుడు ప్రదీప్ రెడ్డి అన్నారు గురువారం బాపుల దొడ్డి గ్రామానికి వచ్చి నర్సిరెడ్డి మృదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు నర్సిరెడ్డి మృతి గల కారణాలను స్థానిక వైసిపి నాయకులను అడిగి తెలుసుకున్నారు అనంతరం నర్సిరెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని చెప్పారు కుటుంబ సభ్యులకు ఏ సమస్య వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**- ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు**



**కొత్తపల్లె, జూన్ 26, ప్రభాతవార్తః** కార్మిక వర్గం ఉద్యోగ భద్రత వేతనాల పెంపు లెబర్ కోడ్ రద్దును నిరసిస్తు దేశ్యాప్తంగా జూలై 9న చేపట్టె సమ్మెల్లో అంగన్‌వాడీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు ఈ హరిత విజ్ఞప్తి చేశారు. గురువారం మండల పరిధిలోని నందికుంట గ్రామంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్స్ యూనియన్ దుద్యాల సెక్టార్ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. ఈసమావేశంలో జూలై 9న సమ్మెకు సంబంధించి బుక్‌లెట్స్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికులు వేతనాల పెంపుకోసం ఉద్యోగ భద్రత కోసం పనిభారాన్ని తగ్గించాలని అనేక పోరాటాలు చేస్తున్నప్పటికి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా కొత్త కొత్త యాప్‌లను తీసుకువచ్చి పనిభారాన్ని పెంచి అంగన్‌వాడీలను మానసిక ఒత్తిడికి గురిచేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక 8 గంటల పనిని 10 గంటలకు పెంచిందన్నారు. దేశవ్యాప్తంగా జూలై 9న కార్మిక వర్గం తమ హక్కుల కోసం చేపట్టిన సమ్మెలో అంగన్‌వాడీ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ దుద్యాల సెక్టార్ కమిటీ కార్యదర్శులుగా రాజమ్మ, శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా నాగమణి, సహాయ కార్యదర్శిగా లైసమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండాలి




**కర్నూలు విద్య, జూన్ 26, ప్రభాతవార్తః** మాదకద్రవ్యాల వినియోగానికి యువత దూరంగా ఉండాలని రాయలసీమ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకట బసవరావు పిలుపునిచ్చారు. వర్సిటి వీసి కాన్ఫరెన్స్‌హాల్‌లో గురువారం జరిగిన అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మత్తు పదార్థల కారణంగా యువత నిర్వీర్యం అవుతుందని ఆయన అందోళన వ్యక్తం చేశారు. రక రకాల అకర్షణలకు లోనై బంగారంలాంటి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన యువతకు హితువు పలికారు. మాదక ద్రవ్యాల నివారణకు వివిధ సంస్థలు చేస్తున్న కృషి అనన్యసామాన్యమని వర్సిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టికే నాయక్ కొనియాడారు. బాధ్యత గలిగిన పౌరులుగా మాదక ద్రవ్యాల జోలికి పోకుండా ఉండడంతో పాటు వాటి బారిన పడినవారికి పునరావాస కేంద్రాల ద్వారా సరైన చికిత్స అందించేలా ప్రతిఒక్కరికి కర్తవ్యమని వర్సిటి రిజిస్ట్రార్ డాక్టర్ విజయ్‌కుమార్ నాయుడు సూచించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జి జి హెచ్ కు మెడికవర్ హాస్పిటల్ మూడు ఏసీలు విరాళం

**కర్నూల్ హాస్పిటల్ జూన్ 26 ప్రభాతవార్త :**



కర్నూలు నగరంలోని సర్వజన ప్రభుత్వ వైద్యశాలకు మెడికవర్ హాస్పిటల్ వారు మానవతా దృక్పథంతో మూడు ఎయిర్ కండీషనర్లు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ – వైద్య సేవల నాణ్యత పెంపునకు దాతల సహకారం అవసరం. మెడికవర్ హాస్పిటల్ అందించిన ఈ విరాళం అవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుంది,"అని అన్నారు. విరాళం అందించిన సంస్థకు ఆసుపత్రి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి సింధు సుబ్రహ్మణ్యం, డా. శివబాల నగాంజన్, మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ డా. మహేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు. ఈ ఏసీలను అత్యవసర విభాగాల్లో త్వరలో ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా రోగులకు శుభ్రమైన వాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధిలో ప్రైవేట్ సంస్థలు భాగస్వాములవడం సంతోషకరమని అధికారులు అభిప్రాయపడ్డారు.

# గుర్తింపు లేకుండ నడుపుతున్న కళాశాలలను వెంటనే సీజ్ చేయాలి

- ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి
- ఫీజు రెగ్యులేషన్ చట్టాన్ని అమలు చేయాలి




**ఆలూరు రూరల్, జూన్ 26, ప్రభాతవార్త :** ఎలాంటి గుర్తింపు లేకుండ నిర్వహించడంతో పాటు అక్రమంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు కళాశాలలు నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఆలూరు ఎంఇఓ కార్యాలయం ఎదుట ప్రగతిశీల విద్యార్థి సంఘం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఓలు 1.2 కోమలాదేవి, చిరంజీవిలకు వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్‌లు రద్దు చేయాలని నినాదాలు చేశారు. ధర్నాను ఉద్దేశించి పిడిఎస్‌యు కార్యదర్శి మునిస్వామి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఇష్టానుసారంగా అనుమతులు పొందకుండ నడుపుతూ వారు చెప్పిన ఫీజుల కట్టాల్సిందే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు జారీచేసిన జిఓనెంబరు1 తుంగలో తొక్కి పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, దుస్తుల పేరుతో వేలకు వేల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దోచుకుంటున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫ్రీ సీటు వచ్చిన వారితో కూడ ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు టిసి ఇవ్వాలంటే రూ.500 ఇవ్వాల్సిందేనని డిమాండు చేస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులకు న్యాయం చేయకపోతే పిఇడిఎస్‌యు ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు.ప్రసాద్‌నాయక్, వర్మనాయక్, ఉచ్చిరప్ప, మనోహర్, అనిల్, సుధాకర్, వంశీ, మధు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ ప్రిన్సిపల్,విద్యాకమిటీ చైర్మన్ మధ్య వాగ్వాధం

- మేరిట్ విద్యార్థులకు అన్యాయం జరిగితే సహించేది లేదు
- రాజీనామకు సిద్ధపడిన ఛైర్మన్



**గోనెగండ్ల,జూన్,26,ప్రభాతవార్త :** గోనెగండ్ల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ షహినా పర్విన్, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గౌస్ మధ్య విద్యార్థుల సీట్ల ఎంపిక విషయంలో గురువారం తీవ్రస్థాయిలో వాగ్వదం చోటు చేసుకుంది.వారి మధ్య మాటకు మాట పెరగడం వాగ్వాధం తీవ్రస్థాయికి చేరడంతో ఛైర్మన్ రాజీనామకు సిద్ధపడ్డాడు.కొందరు ఛైర్మన్ ను వారించారు.మోడల్ స్కూల్ పాఠశాలలో ప్రిన్సిపల్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఛైర్మన్ ఆరోపించారు.6,7,8, ఇంటర్ మీడియట్ తరగతులకు మేరిట్ ప్రకారం విద్యార్థులను ఎంపిక చేయకుండా ప్రిన్సిపల్ తన ఇష్టాను సారం తక్కువ మార్కులు వచ్చిన వారిని ఎలా ఎంపిక చేశారని ఛైర్మన్ ప్రశ్నించారు.తాను మాత్రం నియమ నిబంధనల ప్రకారమే ఎంపిక చేశానని ప్రిన్సిపల్ వాధించారు.గోనెగండ్లకు చెందిన మంజూనాథ్ అనే అరవ తరగతి విద్యార్థి మోడల్ స్కూల్ లో నిర్వహించిన ప్రవేశ పరీక్షలో 66 మార్కులు వచ్చాయి ఆ పిల్లావాడిని కాదని తక్కువ మార్కులు వచ్చిన విద్యార్థికి ఎట్లా సీటు కేటాయించారని ఛైర్మన్ ప్రశ్నించారు.విద్యార్థి సంఘాల నాయకులు కలుగజేసుకొని పాఠశాలలో ప్రిన్సిపల్ పర్యవేక్షణ సక్రమంగా లేదని గత వారం రోజుల క్రితం పిల్లలకు పుడ్ పాయిజన్ అయిందని దీనికి బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నించారు.పాఠశాల నిర్వహణలో ఛైర్మన్ జోక్యం చేసుకోరాదని ప్రిన్సిపల్ అనడంతో మేరిట్ విద్యార్థులకు కూడా న్యాయంగా సీట్ ఇవ్వలేని స్థితిలో పాఠశాల ఛైర్మన్ గా ఉండేకంటే రాజీనామ చేసి వెలతానని గౌస్ అన్నారు.పాఠశాలలో జరుగుతున్న అక్రమాలను గురించి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని గౌస్ అన్నారు.

# స్వామి సహజానంద సరస్వతిగారి 75వ వర్ధంతి సందర్భంగా..




**కర్నూలు, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలు సీపీఐ కార్యాలయములో ఎపి రైతు సంఘముఅద్వర్యములో స్వామి సహజా నంద సరస్వతి గారి చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పూలమాలవేసి ఘననివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు జిల్లా సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు అధ్యక్షత వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఎపి రైతుసంఘము రాష్ట్ర కార్యదర్శి పి జగన్నాథం గారు మాట్లాడుతూ స్వామి సహజానంద సరస్వతి గారు జాతీయవాది, రైతు ఉద్యమ నాయకుడు. "స్వామి సహజానంద సరస్వతి" వారు అని ఆయన బీహార్‌లో రైతు ఉద్యమానికి నాయకత్వం వహించి ప్రారంభించారని మరియు భూస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించారని. వారు భూమిహార్ బ్రాహ్మణ సమాజంలో సంస్కరణలు తీసుకురావడానికి ప్రయత్నించారని మరియు రైతులకు న్యాయం కోసం పోరాడారని 1936 లో అఖిల భారత కిసాన్ సభను స్థాపించడంలో కూడా ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారని స్వామిసహజానంద సరస్వతి రైతుల హక్కుల కోసం చేసిన పోరాటం కారణంగా, ఆయనను "రైతుల నాయకుడు" అని కూడా పిలుస్తారని. స్వామి సహజానంద సరస్వతి గారు జాతీయవాది, మరియు దేశవ్యాప్తంగారైతు ఉద్యమానికి నాయకత్వం, భూస్వామ్య వ్యవస్థను వ్యతిరేకించడం, అఖిల భారత కిసాన్ సభమెదటీ జాతీయ అధ్యక్షులు ఆయన అనేక రైతు సంస్కరణలు తీసుకోచ్చిన ఘనతఅయనది వారి అశయాలను కోనసాగిద్దామని పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమములో సిపిఐ సహాయ కార్యదర్శి చింతల మహేష్ కర్నూలు ఎ ఐ వై యఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పార్టీ నగర కార్యవర్గ సభ్యుడు బిసన్న మహిళా సమైక్య నగర కార్యదర్శి భారతి శాఖ కార్యదర్శులు రభీయ మాధవి రామాంజనేయులు గౌడ్ కృష్ణ నాయక్ మల్లికార్జున మొదలగువారు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

# సీఐ, ఎస్‌లను సన్మానించిన టీడీపీ నాయకులు




**ఆలూరు, జూన్26, ప్రభాతవార్త;** ఆలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) రవిశంకర్‌రెడ్డిని, ఆలూరు ఎస్ఐ మహబూబ్ బాషని గురువారం హొళగుంద టీడీపీ పార్టీ నాయకులు అబ్దుల్ రహమాన్, సీబీఎన్ ఆర్మీ హొళగుంద మండలాధ్యక్షుడు ముల్లా మోయిన్ లు సన్మానించారు. శాలువా, పూల మాలలు వేసి మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**కొలిమిగుండ్ల, జూన్ 26,ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనాయునిపేటలో గురువారం సిఐ రమేష్ బాబు పర్యటించి గ్రామ ప్రజలను సమావేశపరిచి గ్రామంలో పీర్లపండుగ వస్తున్న సందర్భంగా ప్రజలందరు ఐక్యమత్యంతో ఉండి ప్రశాంత వాతావరణంలో పీర్ల పండుగ జరుపుకోవాలని ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాతంగా జరుపుకోవాలని గ్రామంలోని పీర్ల పండుగ కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు హెచ్చరికలు జారీచేశారు.

# సమాజ శ్రేయస్సుకు మాదక ద్రవ్యాల నియంత్రణే ముఖ్యం..

- డ్రగ్స్‌కు బానిసై విద్యార్థులు జీవితాన్ని నాశనం చేసుకోవద్దు..
- విద్యార్థిని విద్యార్థులతో యాంటీ డ్రగ్‌పై భారీ ర్యాలీ..
- ఎక్సైజ్ సిఐ భార్గవరెడ్డి, కోసిగి సిఐ మంజునాథ్‌లు..




**కోసిగి, జూన్ 26, ప్రభాతవార్త** సమాజ శ్రేయస్సుకు మాదక ద్రవ్యాలను నియంత్రించడమే ఎంతో ముఖ్యమని, విద్యార్థులు గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాల బారిన పడితేభవిష్యత్తు అంధకారమవుతుందని, ఈ డ్రగ్స్ ఆరోగంతో పాటు జీవితాన్ని, కుటుంబాన్ని నాశనం చేస్తుందని కోసిగి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐభార్గవరెడ్డి, కోసిగి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మంజునాథ్‌లు పిలుపునిచ్చారు..గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఎక్సైజ్ శాఖ, పోలీసుశాఖల ఆధ్వర్యంలో కోసిగిలో విద్యార్థిని విద్యార్థులతో భారీ ర్యాలి నిర్వహించి వైస్సార్ సర్కిల్‌లో మానవ హారం ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా ఎక్సైజ్, సివిల్ సిఐలు భార్గవరెడ్డి, మంజునాథ్‌లు మాట్లాడుతూ డ్రగ్స్ ఒక వ్యక్తినిమాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని కూడా నాశనం చేస్తుందని, యువత తమ శక్తియుక్తులను మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను వృధా చేసుకోరాదన్నారు.. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.. మాదక ద్రవ్యాల నిరోధానికి పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలు పంచుకోవాలని కోరారు.. ముఖ్యంగా డ్రగ్స్ నిర్మూలన విద్యార్థులు, యువత చేతిలోనే ఉందన్నారు..డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం లో విద్యార్థులు భాగస్వాములై ప్రజలందరినీ చైతన్యవంతులను చేయాలని కోరారు.. అనంతరం స్థానికి బాలుర ఉన్నతపాఠశాల నుండి ఊరి వాకిలి మీదుగా వైయస్సార్ సర్కిల్ చేరుకుని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మానవహారం నిర్వహించారు.. ఈసందర్భంగా మాదక ద్రవ్యాలను పూర్తిగా నిరోధిస్తామని ప్రతిజ్ఞ చేయించారు..ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు నాగేంద్ర, కార్తీక్, పెద్దకడబూరు ఎస్ఐనిరంజన్‌రెడ్డి, ఎఎస్ఐ నాగరాజు, పోలీసులు శ్రీనివాసులు, రమేష్, ఎక్సైజ్ పోలీసులు తిక్కయ్య, మునిరంగడు, భరత్, రవి, బాలుర ఉన్నత పాఠశాలపిడి రాజారాం, కాలేజ్ లెక్చరర్లు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# సంక్షేమ ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి- ఎమ్మెల్యే గిత్త జయసూర్య



**జూపాడుబంగ్లా, జూన్ 26 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య టిడిపి నాయకులకు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన జూపాడు బంగ్లాలోని వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో గురువారం టిడిపి మండల విస్తృత స్థాయి సమావేశం మండల కన్వీనర్, యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అదిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. చంద్రబాబు సిఎం కాగానే పింఛను రెటింపు చేసి ఆదుకున్నారన్నారు.అలాగే మెగా డిఎస్సీ ప్రకటించి 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి శ్రీకారం చుట్టారన్నారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలెండర్లను ఉచితంగా ఇచ్చే పథకాన్ని అమలు చేసి ఇప్పటికే రెండు సిలిండర్లను ఇచ్చారన్నారు. ఇక అన్నదాత సుఖీభవను త్వరలో ఇవ్వబోతున్నారన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. వీటన్నిటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపిని గెలుపించుకోవడం మనముందున్న లక్ష్యమన్నారు. పార్టీ పటిష్టత కోసం అందరం ఐక్యమత్యంగా క్రుషిచేయాలని పిలుపు నిచ్చారు. జూలై 1 నుంచి నిర్వహించబోవు గడపగడపకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గడపగడపకు తిరిగే నాయకులు.. కేవలం ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలే కాకుండా నియోజకవర్గంలో ఏడాది కాలంలో చేసిన ప్రగతిని కూడా వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ్ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ గిరీశ్వర రెడ్డి, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, డిసిసి చైర్మెన్ కట్టా పరమేశ్వరరెడ్డి, మందడి నారాయణరెడ్డి, వెంకటాపురం సర్పంచ్ మండల అబ్జర్వర్ రాజారెడ్డి, సర్పంచ్ మోటు బాలయ్య, రమణారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, సుధాకర్, రవి యాదవ్, పిక్కిలి శ్రీనివాసులు, రవికాంత్, జంగాల పెద్దన్న, దేవసాయం, రసూల్, క్రుష్ణారెడ్డి, లక్ష్మణ్ గౌడ్, దొరబాబురెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, టిడిపి కార్యకర్తలు

## మాదక ద్రవ్యాలను సేవించడం ఆరోగ్యానికి హానీకరం

- టీడీపీ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి




**మంత్రాలయం, జూన్26, ప్రభాతవార్త;** మాదక ద్రవ్యాలను సేవించడం మన ఆరోగ్యానికి హానికరమని టీడీపీ మంత్రాలయం ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం మంత్రాలయంలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలైన సిగరెట్, మద్యం, గుట్కా, పాన్ మసాలా, డ్రగ్స్, కొకైన్ తదితర వాటిని సేవించడం మానుకోవాలన్నారు. వీటి జోలికి వెళ్లి మీ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అశోక్‌రెడ్డి, పట్టణాధ్యక్షులు వరదరాజు, కమ్మరి నరసింహులు, గుడిసె రాజన్న, ఎస్ఎంసీ చైర్మన్ నతానియేలు, ఇజ్రాయెల్, నాగరాజు, డీసీ తిమ్మప్ప, సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజల్, ఈఓ ఉపేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పట్టా ఇల్లును అమ్మి.. దర్జాగా సొమ్ముచేసుకున్న మాయలోడు..!

- 2009 వరద పునరావాసం కింద జంగం కవితకు పట్టా ఇల్లు
- తన ఇంటిని తనకు ఇప్పించాలంటూ పోలీసులకు బాధితుడి ఫిర్యాదు



**నందవరం, జూన్ 25, ప్రభాతవార్త:** 2009 వరదల్లో పూర్తిగా నేలమట్టమైన గ్రామాల్లో నాగలదిన్నె గ్రామం ఒకటి ఇక్కడ 1950 పట్టాలను దాదాపు ప్రజలక అందించాలని కేటాయించారు. పాలకులు అధికారుల తప్పిదాల వల్ల బాధితులకు అసలు పట్టాలు ఇవ్వకుండా చేతికి నకిలీ పట్టాలు అందించడం ఆ గ్రామ వరద బాధితులకు శాపంగా మారింది. నాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా చాబితాలో రూపొందించడంతో 2009 వరదబాధితుల కష్టాలు వర్ణణాతీతంగా మారాయి. ఏవరి స్థలాలు ఏవరు అమ్ముకుంటున్నారో ఏవరి స్థలాలు ఏవరు కబ్జా చేస్తున్నారు అన్నది ఆ గ్రామంలో అంతుపట్టని విషయం. వివరాలు ఇలా జంగం కవిత భర్త జంగం వీరయ్యస్వామి, 2009 వరదల్లో ఇల్లు కోల్పోవడం అప్పటి ప్రభుత్వం ఆయనకు పట్టా ఇంటిని మంజూరు చేసింది. కొద్దిరోజుల నుండి జంగం వీరయ్య బళ్లారి వద్ద ఇంట్లాంపురం గ్రామ శివాలయంలో పూజారిగా పనిచేస్తున్నారు. అప్పడప్పుడు సొంత గ్రామమైన నాగలదిన్నెకు వచ్చి తనకు ఇచ్చిన ఇంటిని చూసి మళ్లి అక్కడికి వెళ్లె వారు ఇదే అదునుగా భావించి అక్కడున్నటువంటి మైనార్టీ రుక్మాన్ బాష జంగం కవితి పట్టాపై కన్నుపడింది. దీన్ని అదునుగా భావించి పట్టా ఇల్లును అమ్మి దర్జాగా సొమ్ముచేసుకున్న ఓ మాయలోడు...పెద్దలు చెప్పిన సామెతలు సొమ్ముఒకరిది సోకు ఒకరిది అన్నట్లుగా ఇల్లు ఒకడిది...సోకు మరోకరిది అన్నట్లుగా బంగి వీరన్నకుమారుడు బంగి వీరబాబుకు రుక్మాన్‌బాష జంగం కవిత పట్టా ఇల్లును అమ్ముకొని సొమ్ముచేసుకున్నాడు. ఇదంతా తెలిసి పట్టాదారుడు సొంత గ్రామానికి వచ్చి ఇది నా ఇల్లు అని వీరబాబును నిలదియగా బంగి వీరబాబు మాత్రం మైనార్టీ రుక్మాన్‌బాషా దగ్గర నుండి నేను కొన్నానని బదులు సమాధానం ఇచ్చారు. గ్రామంలో ఉన్న పెద్దలను జంగం కవిత భర్త జంగం వీరస్వామి ఆశ్రయిస్తే అక్కడ తనకు న్యాయం జరగలేదు. బాధితులు ఏమిచేయాలో తెలియక స్థానిక పోలీస్‌స్టేషన్ వరకు వచ్చి రుక్మాన్‌బాషా, బంగి వీరబాబుపై ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదుచేస్తామని పోలీసులు తెలిపినట్లు జంగం వీరస్వామి పత్రికాముఖంగా తెలిపారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు తమ పట్టా ఇంటిని తమకు ఇప్పించి న్యాయం చేయాల్సిందిగా కోరారు.

## నేడు పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం

- ఎమ్మెల్యే, ఎంపీలకు కార్మికుల ఆహ్వానం



**బేతంచెర్ల, జూన్ 26, ప్రభాతవార్త:** ప్రముఖ పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ పునఃప్రారంభం ఎట్టకేలకు 7 నెలల తరువాత శుక్రవారం పునఃప్రారంభం కానున్నట్లు కార్మిక నాయకులు తెలిపారు. 2024 నవంబర్ 15న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ ఉత్పాదకతను నిలిపివేసింది. దీంతో ప్రత్యక్షంగా పరోక్షంగా ఫ్యాక్టరీపై అధారపడి బ్రతికే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యాయి. అలాగే 13 మంది పర్మనెంట్ కార్మికులకు ఎన్‌సిఎల్‌టి తీర్పు ఇచ్చినప్పటికి తిరిగి ఉద్యోగంలోకి తీసుకోకపోవడంతో కార్మికులు దాదాపు 19 రోజుల పాటు నిరసన కార్యక్రమాలు తెలియజేయడం జరిగింది. దీనికి మద్దతుగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి యాజమాన్యంపై అన్నివిధాలుగా ఒత్తిడి తెచ్చి ఫ్యాక్టరీ పునఃప్రారంభానికి యాజమాన్యం అంగీకరించేలా బకాయి వేతనాలు చెల్లించేలా ఒప్పుకోవడం జరిగింది. ఇందులో భాగంగా ఫ్యాక్టరీ పునఃప్రారంభం శుక్రవారం కానుండడంతో కార్మికులు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మను, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరిని ఆహ్వానించినట్లు తెలిపారు. ఫ్యాక్టరీ పునఃప్రారంభం పట్ల కార్మికులు వారి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## స్వర్ణరధారూఢులైన శ్రీస్వామిఅమ్మవారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, జూన్26, ప్రభాతవార్త** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరి నంచుకోని గురువారంనాడు స్వర్ణరధారూఢులైన శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజదాకాలు నిర్వహించడం జరిగింది. ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున ముందుగా శ్రీస్వామివారికి మహా న్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.కాగా వర్షం కారణంగా స్వర్ణరధోత్సవం నిలుపుదల చేయడం జరిగింది.ఈ పూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు.తరువాత రధారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా కార్యక్రమంలో కోలాటం,డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.ఈ పూజాదికాలలో ఆలయ అధికారులు, అర్చక స్వాములు, తదితర సిబ్బంది,శివసేవకులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ




**నందికొటూక్రు, జూన్ 26,ప్రభాతవార్త:** మాదకద్రవ్య రహిత దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులు అధికారులు మాదకద్రవ్యానికి వ్యతిరేకంగా భారీ ర్యాలీ నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డా.బైరెడ్డి శబరి పాల్గొన్నారు. స్థానిక పటేల్ సెంటర్‌లో మానవహారం చేసి డ్రగ్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా చేద్దామని నాయకులు, అధికారులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.బేబి, ఎంపిడివో సుబ్రమణ్యంశర్మ, తహసిల్దార్ బి.శ్రీనువాసులు, ఆత్మకూరు డియస్పీ రామాంజి నాయక్, ఎక్సైజ్‌శాఖ సి.ఐ. రామాంజనేయులు, సి.ఐ.లు సుబ్రమణ్యం,ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర సివిల్‌సప్లై డైరెక్టర్ మహేష్‌నాయుడు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎపి ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటి స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సమావేశం

**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి**



వాటర్ అథారిటి ఆధ్వర్యంలో స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ సమావేశంలో రాష్ట్ర రోడ్లుభవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి.జనార్ధనరెడ్డి పాల్గొన్నారు. విజయవాడలోని నోవాహోటల్‌లో ఎపి ఇన్ ల్యాండ్ వాటర్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశాన్ని బిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భాగస్వామ్య పక్షాలను ఉద్దేశించి బిసి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యం, ఎపి ఇన్ ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ చైర్మన్ జెడ్.శివప్రసాద్, పెట్టుబడులు, మౌలికసదుపాయాలశాఖ కార్యదర్శి యువరాజ్, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

- సామాజిక బాధ్యతతో డ్రగ్స్ నిర్మూలనకు కృషిచేయాలి
- రిజిస్ట్రార్ డా.కట్టా వెంకటేశ్వర్లు



**కర్నూలు విద్య, జూన్ 26, ప్రభాతవార్త:** యువత మాదకద్రవ్య వినియోగం, అక్రమ రవాణాకు దూరంగా ఉండాలని అలా ఉన్నప్పుడే మనదేశం అన్నివిధాల అభివృద్ధి చెందుతుందని క్లస్టర్‌యూనివర్శిటి రిజిష్ట్రర్ డా.కట్టా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం క్లస్టర్ యూనివర్శిటిలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం, అక్రమ నివారణ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు బోధనేతర సిబ్బందితో డ్రగ్స్ జోలికి వెళ్లమని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం ద్వారా బంగారు భవిష్యత్తు ఉన్న యువత డ్రగ్స్ వాడి శరీరం నిరసించిపోయి చివరకు ప్రాణాల మీదకు తెచ్చెకుంటున్నారని ఇది మంచి పరిణామం కాదని హితువు పలికారు. ప్రతిపౌరుడు డ్రగ్స్ గురించి తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలన్నారు. సిల్వర్ జూబ్లి డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈమధ్యకాలంలో కొంతమంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడి తమ జీవితాలే కాక తల్లిదండ్రుల జీవితాలు కూడ నాశనం చేస్తున్నారని అలా చేయడం మంచి పరిణామం కాదని యువతకు సూచించారు. క్లస్టర్ అడ్మినిస్ట్రేషన్ డీన్ డా.హెచ్ అక్తర్ బాను మాట్లాడుతూ యువ భారత్ మన బలమే కాదు ప్రపంచ ఆర్థిక శక్తి, భౌతిక సంపద కన్న కొన్ని రెట్లు మిన్న అయినా ఈ మానవ సంపదను కాపాడుకోవాల్సిన అవశ్యకత మనందరిపై ఉందని ఆమె అన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ప్రసాద్‌రెడ్డి, క్లస్టర్ యూనివర్శిటి ఎగ్జామినేషన్స్ డీన్ డా.నాగరాజు శెట్టి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అఫీసర్స్ డా.బి అనుషా, డా.వినోలియా, హరిష్, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు వద్దు-చదువు ముద్దు




**ఆలూరు రూరల్, జూన్ 26, ప్రభాతవార్త** యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు దూంగా ఉండాలని హౌసింగ్‌శాఖ జిల్లా పిడి చిరంజీవి, సిఐలు రవిశంకర్, లలితాదేవిలు కోరారు. గురువారం ఆలూరు పట్టణంలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు వద్దు-చదువు ముద్దు అంటూ అధికారులు, విద్యార్థులు మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని నినాదాలు చేశారు.అనంతరం పిడి చిరంజీవి మాట్లాడుతూ మాదకద్రవ్యాల బారిన పడి ఉజ్వలభవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచించారు. బాగా చదివి ఉన్నతశిఖరాలకు చేరుకుని బంగారు భవిష్యత్తును సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మహబుబ్‌బాష, నవీన్, షరీఫ్, ఎంఇఓ కోమలదేవి, ఆర్ఐ బసవన్నగౌడ్, హౌసింగ్ ఎఇలు విజయకుమార్, గంగమ్మ, టిడిపి నాయకులు నరసప్ప, హనుమప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నంది డెయిరీలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు



**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి** నంది డెయిరీలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి పవన్‌కిషోర్, వ్యవసాయధికారి విశ్వనాథ్, పుడ్‌ఇన్‌స్పెక్టర్ వెంకటరాముడు, కాశీంవలిలు గురువారం తనిఖీలు నిర్వహించారు.



## నిష్పక్షపాతంగా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**పగిద్యాల, జూన్ 26,ప్రభాతవార్త** పగిద్యాల మండలంలో నిష్పక్షపాతంగా ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలనీ అధికారులను నంద్యాల జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని గురువారం జాయింట్ కలెక్టర్ అకస్మికంగా సందర్శించారు. కార్యాలయంలోని రికార్డు గదిని, కార్యాలయ రికార్డులను పరిశీలించారు. తహశీల్దార్ , సిబ్బంది రోజువారి కార్యక్రమాల నిర్వాహణపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలను అందించాలన్నారు. పిజిఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం, రీసర్వే అంకాశాలపై సమీక్ష నిర్వహించి తగినసూచనలు చేశారు. ప్రజల సమస్యల పట్ల ఏలాంటి అశ్రద్ధ వహించకుండా ఏప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేందుకు వేగవంతంతో పాటు నాణ్యత నిష్పక్షపాతంగా సత్వరమే సమస్యలను పరిష్కరించేలా కృషిచేయాలనీ జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరాముడు, డీటీలు మధు, మురళీ, రెవెన్యూ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



## శక్తియాప్ తో బహుళప్రయోజనాలు

- సిఐ జయరాం

**నంద్యాల, జూన్ 26, ప్రభాతవార్త ప్రతినిధి** జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్ రాణా ఆదేశాలమేరకు గురువారం నంద్యాల జిల్లా హెడ్‌క్వార్టర్ ఇంచార్జి, మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్ఓ జయరాం నంద్యాలలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శక్తియాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం వల్ల బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని సూచించారు. 112, 1930 సైబర్‌నేరాలపై అవగాహన, బాల్యవివాహాలు, ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ఆడపిల్లలపై జరుగుతున్న నేరాలు, ఆపద సమయంలో ఎలా స్వీయరక్షణ పొందాలి అన్న అన్న అంశాలపై అవగాహన కల్పించారు. శక్తిటీం, శక్తియాప్‌లపై అవగాహన కల్పించి ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకుని ఫీచర్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్, సేఫ్‌ట్రావెల్ మిస్సింగ్ కేసులకు సంబంధించి అవగాహన కల్పించారు. ఆపద సమయంలో ఎలా స్వీయరక్షణ పొందాలో మహిళా కానిస్టేబుల్ ద్వారా చూపించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఎఎస్ఐ, హెడ్‌కానిస్టేబుళ్లు, మహిళాకానిస్టేబుల్, కానిస్టేబుళ్లు, తదితరులు



## యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు

: మాదక ద్రవ్యాల దుష్పరిణాలపై పట్టణంలో ర్యాలీ

**ఆత్మకూరు, జూన్26,ప్రభాతవార్త:** మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా యువత ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని తహశీల్దార్ రత్నరాధిక, అర్బన్ సిఐ రాము, ఎక్సైంజ్ ఇన్‌స్పెక్టర్ ఈ.మోహన్‌రెడ్డిలు అన్నారు. గురువారం మాదక ద్రవ్యాలు దుష్పరిణాల దినోత్సవం సందర్భంగా

# అత్యంత వైభవంగా యాగంటిపల్లె పెద్దమ్మ తల్లి 16 రోజుల పండుగ



**బనగానపల్లె, జూన్ 26,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని బనగానపల్లె రహదారిలోని యాగంటిపల్లె పొలిమేర వద్ద యాగంటిపల్లె గ్రామ దేవత (పెద్దమ్మతల్లి అమ్మవారు) 16 రోజుల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామ కమిటీ వారు ఈనెల 12, 14 తేదిల్లో 41 ఏళ్ళ తరువాత అమ్మవారి దేవర అత్యంత వైభవంగానిర్వహించారు. దేవర అనంతరం అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి బనగానపల్లె రహదారిలో నిమజ్జం గావించారు. అమ్మవారికి నిత్యపూజలు చేసేందుకు కమిటీ వారు పొలిమేరలో అమ్మవారికి ప్రత్యేక మండపం నిర్మించి అందులో భాగంగా అక్కడ కొలువైన అమ్మవారిని చల్లబరిచే క్రతువులో భాగంగా చల్లముద్ద నైవేద్యంగా సమర్పించి అమ్మవారి 16 రోజుల పండుగను అత్యంత ఘనంగా నిర్వహించారు. యాగంటి పల్లె గ్రామస్థులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజల సైతం పొలిమేర పెద్దమ్మ తల్లికి పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. ఈసందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు. 16 రోజుల పండుగను పురస్కరించుకొని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రైతు సంబరాల పేరిట రాతిదూలం లాగు పందెం నిర్వహించారు. పలు ప్రాంతాల నుండి 14 జతల వృషభరాజాలు పాల్గొన్నాయి.